# విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

**99592 92159**



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 165 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 06 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## వికసిత్ భారత్‌కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తాం

### ఇరుదేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలని ఆకాంక్ష



ఢిల్లి : భారత్- రష్యా స్నేహసంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్? పేర్కొన్నారు. ద్వైపాక్షిక భేటీలో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మోదీ, తాను చర్చించామని చెప్పారు. భారత్?కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో భాగంగా ఆయిల్, గ్యాస్?, బొగ్గు అన్నింటినీ సరఫరా చేస్తామని వెల్లడించారు. మిగతా..2లో

## విమానాన్ని పేల్చేస్తాం: హైదరాబాద్ వస్తున్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు

### హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఈ-మెయిల్ బెదిరింపు

### అధికారులు అప్రమత్తం.. సురక్షితంగా విమానం ల్యాండింగ్

### తనిఖీలు నిర్వహించగా లభించని అనుమానాస్పద వస్తువులు



ఢిల్లి : దుబాయ్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాన్ని పేల్చేస్తామంటూ మిగతా..2లో

## రేవతి పండంటి బిడ్డకు జన్మనిచ్చిందని తెలిసి ఆనందపడ్డాను



★ మహిళా కానిస్టేబుల్ రేవతికి సీమంతం చేసిన హోంమంత్రి అనిత

★ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన కానిస్టేబుల్

★ విశాఖలో విధుల్లో ఉన్న రేవతిని పలకరించి, చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి

★ ఇదొక మరిచిపోలేని అనుభూతి అంటూ మంత్రి అనిత వ్యాఖ్య

అమరావతి: ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత ఒక మహిళా కానిస్టేబుల్ పట్ల తనకున్న ఆత్మీయతను చాటుకున్నారు.

## చదువే బలమైన ఆయుధం

## లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే ఉంది

- చిలకలూరిపేటలో మెగా పీటీఎంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్
- విద్యార్థులు ప్రదర్శించిన ఆత్మరక్షణ విద్యలను తిలకించిన పవన్
- పవన్ కల్యాణ్ పూర్తిస్థాయి గ్రంథాలయంతో పాటు 25 కంప్యూటర్లను తన సొంత ఖర్చుతో సమకూరుస్తానని హామీ ఇచ్చారు.



మిగతాది 2లో

అమరావతి : నేటితరం విద్యార్థుల ఆలోచనలు, ప్రవర్తనే మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి దాగి ఉంటుందని దాన్ని వెలికితీసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట శ్రీ శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కు పవన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. చదువే బలమైన ఆయుధమని లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని పవన్ అన్నారు. గురువును దైవంగా భావించే సంస్కృతి మనదని చెప్పారు. పిల్లల జీవితాలను ఉపాధ్యాయులే ఎక్కువ ప్రభావితం చేస్తారన్నారు. పాఠశాలలో సరైన గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ లేని విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ పూర్తిస్థాయి గ్రంథాలయంతో పాటు 25 కంప్యూటర్లను తన సొంత ఖర్చుతో సమకూరుస్తానని హామీ ఇచ్చారు.

చదువే బలమైన ఆయుధం - లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే ఉంది

## పిల్లలంటే నాకు చాలా ఇష్టం

## అందుకే అడిగి మరీ విద్యాశాఖ తీసుకున్నా

- పార్వతీపురం మన్యం జిల్లా భామిని గ్రామంలో మెగా టీచర్ పేరెంట్ మీటింగ్?లో పాల్గొన్న మంత్రి లోకేశ్
- టీచర్ల బదిలీలు పారదర్శకంగా జరిగేలా ఒక చట్టం తీసుకొచ్చామని వెల్లడి



అమరావతి : పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని తల్లిదండ్రులకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సీఎం ఆదేశించారని దానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని గ్రామంలో సీఎం చంద్రబాబుతో కలిసి లోకేశ్ మెగా టీచర్ పేరెంట్ మీటింగ్

## పుతిన్ తో విందుకు శశి థరూర్... రాహుల్, ఖర్గేలకు అందని ఆహ్వానం!



★ పుతిన్ గౌరవార్థం ఈ రాత్రి భారత ప్రభుత్వం విందు

★ విదేశాంగ వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా తనను పిలిచారన్న థరూర్

★ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ

## పాన్ మసాలాపై కొత్త సెస్సు..

## బిల్లుకు లోక్ సభ ఆమోదం

### పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు

### జాతీయ భద్రత, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించాలని నిర్ణయం

### సెస్సును రాష్ట్రాలతో కలిసి పంచుకుంటామని వెల్లడి



ఢిల్లి : పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధిస్తూ, తద్వారా వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి వినియోగించాలని ప్రతిపాదించే 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు-2025'ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై సెస్సును ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రజారోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, సెస్సు ద్వారా వచ్చే నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నట్లు తెలిపారు. మిగతా..2లో

## పౌర అణుశక్తి రంగంలోనూ ప్రైవేటు రంగానికి ద్వారాలు

## బిజినెస్ ఫోరంలో ప్రధాని మోదీ

### రవాణా, కనెక్టివిటీ రంగంలో పూర్తి సామర్థ్యం సాధించాలని నిర్ణయం

### ప్రధాని వికసిత్ భారత్ లక్ష్య సాధనే సంస్కరణల ముఖ్య ఉద్దేశం: ప్రధాని మోదీ



ఢిల్లి : పౌర అణుశక్తి రంగంలోనూ ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించనున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. దీనివల్ల కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పారు. దిల్లీలో జరిగిన భారత్-రష్యా బిజినెస్ ఫోరంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి ప్రధాని మోదీ పాల్గొన్నారు. రవాణా, కనెక్టివిటీ రంగంలో పూర్తి సామర్థ్యాన్ని సాధించాలని ఇరుదేశాలు నిర్ణయించినట్లు తెలిపారు. మిగతా..2లో

## పవన్ కల్యాణ్ మీద అందుకే ఆ వ్యాఖ్యలు చేశా: ఉండవల్లిలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



★ అప్పటి పరిస్థితిని బట్టి పవన్ కల్యాణ్ మీద మాట్లాడానని వెల్లడి

★ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లికి వెళ్లిన మంత్రి

★ చంద్రబాబు విజన్ 2020కి ప్రతిరూపమే హైదరాబాద్ అని కితాబు

## తెలంగాణ అభివృద్ధి కోసం

## ఎవరినైనా కలుస్తా, ఎవరితోనైనా మాట్లాడతా

- వరంగల్ జిల్లా నర్సంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- రూ.532 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగం



హైదరాబాద్ : తెలంగాణ వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వరంగల్ ఎయిర్?పోర్ట్ కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క విమానాశ్రయాన్ని కూడా సాధించలేదని ఆయన విమర్శలు గుప్పించారు. మిగతా..2లో

## విచారణకు పూర్తి స్వేచ్ఛనిస్తామన్న పొంగులేటి



- తమ కుటుంబ సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై కేసుపై పొంగులేటి స్పందన
- అధికారాన్ని అడ్డుపెట్టుకొని కేసును ఆపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని వ్యాఖ్య

మొదటి పేజీ తరువాయి

## రేవతి పండంటి బిడ్డకు జన్మనిచ్చిందని తెలిసి ఆనందపడ్డాను

తాను సోదరిలా భావించి సీమంతం జరిపిన మహిళా కానిస్టేబుల్ రేవతి పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఆ చిన్నారిని తన చేతులతో ఆశీర్వదించడం మరిచిపోలేని అనుభూతి అని మంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "మహిళా దినోత్సవ వేళ సోదరిగా భావించి ఓ మహిళా కానిస్టేబుల్ కు సీమంతం నిర్వహించాను. ఆ సోదరి రేవతి ఇప్పుడు పండంటిబిడ్డకు జన్మనిచ్చిందని తెలిసి ఆనందపడ్డాను. విశాఖపట్నం ఏయూ కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమానికి హాజరైన సందర్భంలో అక్కడ విధులు నిర్విహిస్తున్న కానిస్టేబుల్ రేవతిని పలకరించడం జరిగింది. ఆడపిల్లకు జన్మనిచ్చినట్టు చెప్పింది. రేవతి భర్త బిడ్డను నాకు అందించి ఆశీర్వదించాలని కోరారు. రేవతికి సీమంతం చేసిన చేతులతోనే ఆ చిన్నారికి ఆశీర్వాదాలు అందించడం మరిచిపోలేని అనుభూతి" అని పేర్కొన్నారు.

## పాన్ మసాలాపై కొత్త సెస్సు.. బిల్లుకు లోక్ సభ ఆమోదం

పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు. పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు వర్తిస్తుంది. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీ గరిష్ఠ శ్లాబు అయిన 40 శాతం విధిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సెస్సు వల్ల జీఎస్టీ రాబడిపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధిస్తామని పేర్కొన్నారు. 2010-14 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 7 శాతంగా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గినట్లు ఆమె వెల్లడించారు.

## పుతిన్ తో విందుకు శశి థరూర్... రాహుల్, ఖర్గేలకు అందని ఆహ్వానం!

ఢిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గౌరవార్థం భారత ప్రభుత్వం ఈ రాత్రి ఏర్పాటు చేయనున్న విందులో కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ పాల్గొననున్నారు. అయితే, పార్టీ అగ్రనేతలైన రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు మాత్రం ఈ విందుకు హాజరు కావడం లేదు. వారికి ఆహ్వానం అందలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు ఎన్డీటీవీకి వెల్లడించాయి. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న హోదాలో తనకు ఈ విందుకు ఆహ్వానం అందిందని శశి థరూర్ స్వయంగా ధృవీకరించారు. ప్రభుత్వ విందులకు ఆహ్వానాలు పంపే ప్రక్రియ గురించి తనకు అవగాహన లేదని, రాహుల్, ఖర్గేలను ఎందుకు పిలవలేదో తెలియదని ఆయన వ్యాఖ్యానించారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీతో థరూర్ సంబంధాలు అంత సజావుగా లేని నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. విదేశీ అధినేతలు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతలతో సమావేశమయ్యే సంప్రదాయాన్ని ప్రస్తుత ప్రభుత్వం పక్కన పెడుతోందని, వారిని కలవకుండా ప్రోత్సహించడం లేదని రాహుల్ గాంధీ నిన్ననే విమర్శలు చేశారు. వాజ్‌పేయి హయాంలో కూడా విపక్ష నేతలను కలిసే సంప్రదాయం ఉండేదని గుర్తు చేశారు. ఆయన ఈ ఆరోపణలు చేసిన మరుసటి రోజే, పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఖర్గే, రాహుల్ గాంధీలకు ఆహ్వానం అందకపోవడం గమనార్హం.

## పౌర అణుశక్తి రంగంలోనూ ప్రైవేటు రంగానికి ద్వారాలు

వికసిత్ భారత్ లక్ష్యసాధనే ఈ సంస్కరణల ముఖ్యఉద్దేశమని ప్రధాని మోదీ చెప్పారు. "రక్షణ, అంతరిక్ష రంగాల్లో ప్రైవేటు రంగానికి ద్వారాలు తెరిచాం. ఈ రంగాల్లో కొత్త అవకాశాలు లభిస్తాయి. ఇక పౌర అణుశక్తి రంగంలోనూ కొత్త అవకాశాల ద్వారాలు తెరవబోతున్నాం. ఇవి పరిపాలనాపరమైన సంస్కరణలు కావు. మనసుతో చేపట్టిన సంస్కరణలు. వికసిత్ భారత్ లక్ష్యసాధనే ఈ సంస్కరణల ఉద్దేశం. రవాణా, కనెక్టివిటీ రంగంలో పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు ప్రాధాన్యం ఇచ్చాం. చెన్నై-వ్లాదివొస్టోక్ కారిడార్‌పై ముందుకు వెళ్లేందుకు కట్టుబడి ఉన్నాం. దీనివల్ల రవాణా సమయం తగ్గుతుంది. వ్యయం తగ్గుతుంది. వాణిజ్యానికి కొత్త మార్కెట్లు తెరుచుకుంటాయి. డిజిటల్ టెక్నాలజీ సాయంతో కస్టమ్స్, రవాణా క్రమబద్ధీకరణ వ్యవస్థను వర్చువల్ వాణిజ్య కారిడార్‌తో అనుసంధానం చేయొచ్చు. దీనివల్ల కస్టమ్స్ క్లియరెన్స్ వేగం పెరుగుతుంది. పేపర్ వర్క్ తగ్గుతుంది. కార్గో మూమెంట్ వేగం పెరుగుతుంది."

## వికసిత్ భారత్‌కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తాం

వికసిత్ భారత్?కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్ ప్రసంగించారు. "ఇంధన రంగంలో కూడా విజయవంతమైన భాగస్వామ్యం ఉంది. భారత ఇంధన రంగం అభివృద్ధికి ఆయిల్, గ్యాస్, బొగ్గుతో సహా అవసరమయ్యే అన్నింటిని సరఫరా చేయడానికి మేము భారత్‌తో వ్యాపార భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. వేగంగా ఎకానమీ వృద్ధి చెందుతున్న భారత్‌కు అంతరాయం లేకుండా ఇంధన సరఫరాను కొనసాగించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. మేము అతిపెద్ద భారత అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించే ప్రాజెక్టుపై పని చేస్తున్నాం. ఇప్పటికే ఆరు రియాక్టర్లలో మూడింటిని ఇంధన నెట్‌వర్క్‌కు అనుసంధానించాం. మీతో సంతోషంగా ఒకటి పంచుకోవాలని కోరుకుంటున్నాను. ద్వైపాక్షిక చెల్లింపుల కోసం భారత్, రష్యా క్రమంగా జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయి. వాణిజ్య చెల్లింపులలో దీని వాటా ఇప్పటికే 96 శాతం ఉంది."

## విచారణకు పూర్తి స్వేచ్ఛనిస్తామన్న పొంగులేటి

హైదరాబాద్: తప్పు చేస్తే తన కుమారుడైనా శిక్షకు అర్హుడేనని, చట్టం ముందు అందరూ సమానమేనని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తన కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై నమోదైన భూ వివాదం కేసుకు సంబంధించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం, ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిలోకి జేసీబీలతో ప్రవేశించి కూల్చివేతలకు పాల్పడ్డారనే ఆరోపణలతో రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాక్ష్యాధారాలతో కూడిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దాడి, దౌర్జన్యం కింద కేసు నమోదు చేశారు. ఈ విషయంపై అధికారులతో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, "తప్పు చేసినప్పుడు నేను అయినా, నా కొడుకు అయినా శిక్ష అనుభవించాల్సిందే. ప్రతిపక్షాలు కేసులు పెట్టించాయని చెప్పడం సరికాదు. మేము ప్రభుత్వంలో ఉన్నామని నా కుమారుడిపై కేసు నమోదు చేయవద్దని చెప్పే ఉద్దేశం మాకు లేదు" అని అన్నారు. కేసు నమోదైన తర్వాత విచారణలో నిజ నిర్ధారణ జరుగుతుందని, తప్పు తేలితే చట్ట ప్రకారం శిక్ష పడుతుందని ఆయన వివరించారు. ఒకవేళ ఆరోపణల్లో నిజం లేకపోతే, వార్తలు రాసిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని మంత్రి వ్యాఖ్యానించారు.

## విమానాన్ని పేల్చేస్తాం: హైదరాబాద్ వస్తున్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చెందిన ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందింది. అప్రమత్తమైన అధికారులు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసి ప్రయాణికులను కిందకు దించారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఇప్పటి వరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. హైదరాబాద్ నగరానికి వచ్చే విమానాలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల బాంబు బెదిరింపులు వస్తున్నాయి. గురువారం కూడా వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చే విమానాలను లక్ష్యంగా బాంబు బెదిరింపులు వచ్చాయి సౌదీ అరేబియాలోని మదీనా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో దానిని అహ్మదాబాద్‌కు మళ్లించి తనిఖీలు నిర్వహించారు. షార్జా నుంచి నగరానికి వస్తున్న మరో విమానానికి కూడా బాంబు బెదిరింపు వచ్చింది.

## పవన్ కల్యాణ్ మీద అందుకే ఆ వ్యాఖ్యలు చేశా: ఉండవల్లిలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మీద తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నాయకుల దిష్టి తగిలిందని ఇటీవల పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఆయన సినిమాలను తెలంగాణలో ఆడనివ్వమని మండిపడ్డారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు మంత్రి కోమటిరెడ్డి ఏపీకి వెళ్లారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి ఆయన వచ్చారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ, పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు అలా మాట్లాడానని అన్నారు. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చానని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి ఉండాలని, ఇదే స్నేహం కొనసాగాలని ఆకాంక్షించారు. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపమే హైదరాబాద్ అని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు విజన్‌కు తగినట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని అన్నారు.

# పిల్లలంటే నాకు చాలా ఇష్టం అందుకే అడిగి మరీ విద్యాశాఖ తీసుకున్నా

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో భోదనకు సంబంధించిన వినూత్న పద్ధతుల ప్రదర్శనను తిలకించారు. రాష్ట్ర సమగ్ర శిక్షా రూపొందించిన ప్రాథమిక నమూనా తరగతి గదిని పరిశీలించారు. విద్యార్థుల మధ్య సీఎం, మంత్రి కూర్చొని వారితో ముచ్చటించారు. తరగతి గదిలో బోధన, తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

### పిల్లలంటే నాకు చాలా ఇష్టం అందుకే అడిగి మరీ విద్యాశాఖ తీసుకున్నా: మంత్రి లోకేశ్

ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దేశంలోనే నెం.1 చేయాలని సీఎం ఆదేశించారని మంత్రి లోకేశ్ తెలిపారు. అన్న సమానమైన పవన్ కల్యాణ్ నాకు ఎప్పుడూ సలహాలు ఇస్తుంటారని అన్ని విషయాలపై పవన్‌తో ఎప్పుడూ చర్చిస్తూనే ఉంటాని అన్నారు. మధ్యాహ్న భోజనం, స్కూల్ కిట్, మహిళలకు గౌరవం వంటి అంశాలపై చర్చిస్తామని ఎప్పటికప్పుడు నాకు సలహాలు ఇస్తున్న పవన్ అన్నకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటే నైతిక విలువలు ఉండాలి సూచించారు. సమాజంలో నైతిక విలువలు పెంపొందించాలని చాగంటిని సలహాదారుగా నియమించామని తెలిపారు. కేబినెట్ హోదాతో చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ




సలహాదారుగా నియమించామని కేబినెట్ హోదా ఇచ్చినా ప్రభుత్వ సదుపాయాలను చాగంటి వినియోగించుకోలేదని మంత్రి లోకేశ్ అన్నారు. పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సీఎం ఆదేశించారని మంత్రి లోకేశ్ తెలిపారు. టీచర్ల బదిలీలు పారదర్శకంగా జరిగేలా ఒక చట్టం తీసుకొచ్చామని దేశ భవిత తరగతి గదుల్లోనే రూపు దిద్దుకుంటుందని సీఎం విశ్వసిస్తారని చెప్పారు. ప్రపంచానికి నైపుణ్యం ఉన్న యువతను అందించాలనే లక్ష్యంతో నడుస్తున్నామని తెలిపారు సీఎం కల నెరవేరాలంటే విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకోవాలని గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా పీటీఎం సమావేశాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనేది సీఎం లక్ష్యమని తెలిపారు. పిల్లల్లో దేవుళ్లు కనిపిస్తారు అందుకే పిల్లలంటే నాకు బాగా ఇష్టమని తెలిపారు. పిల్లలంటే ఇష్టముండటం వల్లే చంద్రబాబును అడిగి విద్యాశాఖ తీసుకున్నానని మంత్రి లోకేశ్ తెలిపారు.

# చదువే బలమైన ఆయుధం - లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే ఉంది

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి సమావేశాలు ఎప్పుడూ జరగలేదు : ఆడుకునేందుకు సరైన గ్రౌండ్ లేదని విద్యార్థులు చెప్పడంతో అందుకు తగిన స్థలం చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఒకప్పుడు నాయకులు పాఠశాలల కోసం భూములు ఇచ్చేవారని ఇప్పుడు భూములు లాక్కోవడం వల్లే క్రీడా మైదానాలు లేకుండాపోయాయని ఈ సందర్భంగా పవన్ వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఇలాంటి సమావేశాలు ఎప్పుడు జరగలేదన్నారు. పవన్ కల్యాణ్‌తో 1998లో సినిమా తీయాలని భావించినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లోకి రావడంతో అది సాధ్యం కాలేదన్నారు. " విద్యార్థులకు ఉపాధి కల్పించేలా నైపుణ్యాలు అందించాలి. జాతీయ విద్యా విధానంలో స్కిల్ బేస్డ్ లెర్నింగ్ ఉండాలని ప్రధానికి విన్నవించా. కూటమి నాయకులు పిల్లలకు గ్రంథాలయం సదుపాయాలు కల్పించాలి. మెగా పీటీఎం సమావేశానికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. మెగా పీటీఎం సమావేశాలు నిర్వహించాలన్న లోకేశ్ ఆలోచన అద్భుతం. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అద్భుతంగా ఉంది. స్కూల్ క్రీడా మైదానం సరిపోవట్లేదని విద్యార్థులు నా దృష్టికి తెచ్చారు. విద్యార్థులకు క్రీడా మైదానం సమకూర్చేలా ఉన్నతాధికారులు పరిశీలించాలి. శ్రీశారదా జెడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తా. పిల్లల ఆలోచనలు మెరుగుపరిచేందుకు గ్రంథాలయం ఎంతో అవసరం. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు కృషి చేయాలి. శ్రీశారదా జెడ్పీ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు అందజేస్తాను." - పవన్ కల్యాణ్, ఉప ముఖ్యమంత్రి అప్పుడే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుంది : మరోవైపు ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక దినోత్సవంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దండించినప్పుడు తల్లిదండ్రులు సహకరించాలని అప్పుడే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులే తొలి గురువులని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని పాఠశాలలో మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తోందని




రానున్న మూడేళ్లలో నాణ్యమైన విద్యకు గట్టి పునాదులు వేస్తామని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తోందని టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు వెల్లడించారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. వివిధ జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా, ఎవరితోనైనా మాట్లాడతా

మొదటి పేజీ తరువాయి

ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్?పై పలు విమర్శలు గుప్పించారు. ఓటునే ఆయుధంగా మార్చి గడీల పాలన కూల్చారు : వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కాకతీయ విశ్వవిద్యాలయం పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయని తెలిపారు. తెలంగాణ వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని వరంగల్ జిల్లా ప్రజలు ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఓటునే ఆయుధంగా మార్చి గడీల పాలనను కూల్చారని ప్రజలను ప్రశంసించారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోందని రేవంత్ రెడ్డి వివరించారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం మాత్రం రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ వస్తే



కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారన్నారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యిందని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా, ఎవరితోనైనా మాట్లాడతా: సీఎం "వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడు ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టును కూడా సాధించలేదు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఇచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు మాత్రమే మనకు దిక్కు. హైదరాబాద్‌లో కనిపించే వృద్ధి వరంగల్‌లోనూ ఉండాలని నిర్ణయించాం. మామునూరు ఎయిర్‌పోర్టుకు త్వరలోనే భూసేకరణ పూర్తి చేస్తాం. వచ్చే మార్చిలో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణపనులు ప్రారంభం అవుతాయి"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం : వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్ పార్టీకి మాత్రమేనని రేవంత్ రెడ్డి వివరించారు. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద అన్నదాతలకు ఇచ్చామన్నారు. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వివరించారు. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించామన్న రేవంత్ రెడ్డి, సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా ఎవరితోనైనా మాట్లాడతానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందరూ అండగా నిలిస్తే ఢిల్లీనైనా ఢీకొడతానని అన్నారు.

# భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశం.. ఈ బంధం మరింత బలోపేతమవ్వాలి!

ఈ శిఖరాగ్ర సమావేశం లక్ష్యం.. ద్వైపాక్షిక పురోగతిని సమీక్షించడం, రక్షణ, అంతరిక్షం, ఇంధనం, వాణిజ్య సహకారంలో కొనసాగుతున్న కార్యక్రమాలను అంచనా వేయడం, భవిష్యత్ నిబద్ధతలను రూపొందించడం. భారత్‌పై అమెరికా ఆంక్షలు విధించడంతో, భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొంతమేరకు తగ్గించుకుంది. భారత్-రష్యా స్నేహానికి ఆర్థిక మూలస్తంభంగా ఉన్న ఈ కొనుగోళ్ల తగ్గింపు రష్యాపై కొంత ఆర్థిక ఒత్తిడిని పెంచుతోంది.

**డాలర్ బలహీనపడినా రూపాయి ఎందుకు క్షీణిస్తోంది?**

### రష్యాకు వివిధ మార్గాల్లో చేదోడు

ఈ నేపథ్యంలో పుతిన్ పర్యటన కేవలం రక్షణ లేదా ఎనర్జీ రంగాలకే పరిమితం కాకుండా.. రష్యాకు వివిధ మార్గాల్లో చేదోడుగా నిలిచే కొత్త ఆర్థిక, వ్యూహాత్మక ఒప్పందాలను అన్వేషించేందుకు ఉపయోగపడనుంది. -400 ట్రయంఫ్ క్షిపణి రక్షణ వ్యవస్థ డెలివరీలు, దాని భవిష్యత్తు నిర్వహణపై డీల్స్ కుదిరే అవకాశం ఉంది. %ూఖ%-203 అసాల్ట్ రైఫిల్స్ తయారీకి సంబంధించిన వెంచర్లపై ఒప్పందం, అత్యాధునిక రక్షణ సాంకేతికత అభివృద్ధిలో సంయుక్త పరిశోధన, అభివృద్ధి డీల్స్ జరిగే అవకాశం ఉంది.

**ట్రాన్స్‌జెండర్లు కూడా మనుషులే..!**

### డాలర్‌పై ఆధారపడడం తగ్గించాలి..

చమురు, రక్షణ పరికరాల కొనుగోళ్ల విషయంలో డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడం ఇరు దేశాల లక్ష్యం. దీని కోసం దేశీయ కరెన్సీలైన రూపాయి, రూబుల్ ద్వారా చెల్లింపులు జరిపే సుస్థిర యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంపై కీలక ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఇది అంతర్జాతీయ చెల్లింపుల ఆంక్షల ప్రభావాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. భారతదేశంలో రష్యన్ సాంకేతికతతో నిర్మిస్తున్న కూడంకుళం అణు విద్యుత్ ప్లాంట్ తదుపరి యూనిట్ల నిర్మాణాన్ని



వేగవంతం చేసేందుకు ఒప్పందాలు, గగన్‌యాన్ వంటి భారత అంతరిక్ష కార్యక్రమాలకు రష్యా సహకారం, సంయుక్త ఉపగ్రహ నిర్మాణ ప్రాజెక్టులపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

**కొత్త విత్తన బిల్లు ఎవరి కోసం?**

### కొత్త రకాల డీల్స్‌కి ప్రాధాన్యత!

చమురు కొనుగోళ్లు తగ్గిన నేపథ్యంలో రష్యా భారత్ నుంచి ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ప్రయోజనం పొందేందుకు కొన్ని కొత్త రకాల డీల్స్‌కు ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. ఆంక్షల ప్రభావం తక్కువగా ఉన్న రంగాలపై దృష్టి సారిస్తూ భారత్ నుంచి రష్యాకు వ్యవసాయ ఉత్పత్తులు, ఫార్మాస్యూటికల్స్ (ముఖ్యంగా జెనరిక్ మందులు), ఐటీ సేవలను పెద్ద ఎత్తున ఎగుమతి చేసుకునేందుకు ప్రోత్సాహం లభిస్తుంది. రష్యా ఈ రంగాల్లో భారత్‌ను సుస్థిర సరఫరాదారుగా గుర్తించడానికి ఒప్పందం కుదిరే అవకాశం ఉంది.

**భారత కార్మిక చట్టాలకు కొత్త శకం.. శతాబ్దపు పెద్ద సంస్కరణ**

### నార్త్-సౌత్ ట్రాన్స్‌ఫోర్ట్ కారిడార్

ఇంటర్నేషనల్ నార్త్-సౌత్ ట్రాన్స్‌ఫోర్ట్ కారిడార్ కార్యక లాపాలను వేగవంతం చేయడంపై ఇరు దేశాలు ఆసక్తిగా ఉన్నాయి. ముంబైని రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌తో కలుపుతూ ఇరాన్ మీదుగా సాగే ఈ కారిడార్ పశ్చిమ దేశాల ద్వారా కాకుండా, ప్రత్యామ్నాయ వాణిజ్య మార్గాన్ని అందిస్తుంది. ఇది రష్యా తన వస్తువులను ఇతర దేశాలకు తరలించడానికి కీలక వ్యూహాత్మక ప్రత్యామ్నాయం అవుతుంది. రష్యా తన లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ అమ్మకాలను భారత్‌లో పెంచేందుకు ప్రయత్నించవచ్చు. ముఖ్యంగా ఆర్కిటిక్ ప్రాంతంలోని ఇంధన ప్రాజెక్టుల్లో భారత పెట్టుబడులు పెంచేందుకు ఒప్పందాలు కుదరవచ్చు.. ఇలా ఇరు దేశాల మధ్య వివిధ వ్యాపార, దౌత్య, రక్షణ ఒప్పందాలతో ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# డాలర్ బలహీనపడినా రూపాయి ఎందుకు క్షీణిస్తోంది?

డాలర్ పడిపోతున్న తరుణంలో ఆ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోవడం అంటే ఆర్థిక దారుణమేనా? డాలర్ బలంగా ఉండి అన్ని దేశాల కరెన్సీలు పడిపోతున్నాయి, ఆ క్రమంలో మన రూపాయి కూడా పడిపోతోందని అనుకున్నా ఒక అర్థం ఉంది. కానీ డాలర్ పతనం అవుతున్నా, మన రూపాయి విలువ పెరగక పోవడాన్ని ఏ విధంగా చూడాలి? అన్నదే చర్చగా ఉంది. అసలు ఈ విలువ పతనానికి కారణాలు విశ్లేషించడానికి ఆర్థిక నిపుణులకు ధైర్యం చాలడం లేదు.

### ట్రాన్స్‌జెండర్లు కూడా మనుషులే..!

యూపీఏ హయాంలో మన్మోహన్ వంటి ఆర్థిక నిపుణుడు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో.. రూపాయి విలువ పతనాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకును రంగంలోకి దింపి విదేశీ కరెన్సీ విక్రయాలు చేసి రూపాయిని కాస్త బలం పుంజుకునేలా చేశారు. కనీసం పడిపోకుండా ఆపే ప్రయత్నం చేశారు. కానీ ప్రస్తుతం అలాంటి విధానాలను పట్టించుకోవడం లేదు. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపారాలపై ప్రభావం చూపిస్తోంది. పాలకుల వద్ద దీనికి పరిష్కారం లేదు.

భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశం.. ఈ బంధం మరింత బలోపేతమవ్వాలి!

### రూపాయి బలి కావడానికి కారణం?

దేశ ఆర్థిక వ్యవస్థ స్థైర్యాన్ని కొలిచే కీలక సూచీలో ఒకటి కరెన్సీ విలువ. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్ల ఒత్తిడికి, దేశీయ విధాన పరమైన వైఫల్యాలకు, రాజకీయ-ఆర్థిక అనిశ్చితులకు రూపాయి బలి అవుతుండటం స్పష్టంగా కనిపిస్తోంది. మొన్న రూపాయి విలువ భారీగా పతనం అయింది. డాలర్‌తో పోలిస్తే 90 రూపాయలు క్షీణించి ఆల్ టైం రికార్డ్‌గా నమోదైంది. ఇది మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. అయినా మన పాలకులు రూపాయి ఎందుకు పడిపోయిందో గుర్తించి కట్టడి చేయాలని ఎందుకు అనుకోరు? విదేశీ మదుపుదారులు స్టాక్, రుణ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుం టున్నారు. వాటిని ఇతర చోట్లకు తరలిస్తున్నారు. వారంతా డాలర్ల రూపంలోనే లావాదేవీలు చేస్తారు కాబట్టి డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ తగ్గుతోంది. ట్రంప్ బెది రింపులు, వాణిజ్య పోరు వంటి అనేక సమస్యలు కూడా పలు దేశాల కరెన్సీల విలువ పతనానికి కారణం అవు తున్నాయి. మనపైనా అదే ప్రభావం చూపిస్తోంది.

కొత్త విత్తన బిల్లు ఎవరి కోసం?

చేతులెత్తేసిన ఆర్బీఐ..

రూపాయి పతనాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్బీఐ చెబుతున్నప్పటికీ అవన్నీ ఉత్తుత్తి ప్రయత్నాలే.. గతంలో రూపాయి పతనం అయిన ప్రతీసారి రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగి ఫారిన్ ఎక్స్ఛేంజ్‌ని మార్కెట్‌లో రిలీజ్ చేసి రూపాయి విలువ పతనం కాకుండా కాపాడేది. ఈ ఏడాది ఆగస్టు నాటికి ఆర్బీఐ మార్కెట్‌లో ఫారిన్ ఎక్స్ఛేంజ్‌గా విడుదల చేసే మొత్తం 11 బిలియన్ డాలర్లకు పడి పోయింది. ఆర్బీఐ విధానాన్ని పరోక్షంగా ప్రభుత్వ విధానంగా చెప్పుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్బీఐ దగ్గర 684 బిలియన్ డాలర్ల ఫారిన్ ఎక్స్ఛేంజ్‌లు ఉన్నాయి. అయినా ఆర్బీఐ ఇప్పుడు జోక్యం

# గిరిజనుల ఇల్లు స్థలాల దారి ఆక్రమించడం అన్యాయం



అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 05 :** ఎస్సీ,ఎస్టి సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి ఎన్నో ఏళ్లుగా గిరిజనుల ఇల్లు స్థలాలకు చెందిన దారిని ఆక్రమించుకోవడం అన్యాయమని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని పందికుంట తండాలో గిరిజనుల ఇళ్ల స్థలాల దారిని ఆక్రమించారని రెవెన్యూ అధికారులు వీఆర్వోలు రవికాంత్,ఆదినారాయణ,విలేజ్ సర్వేర్లు బాబు,వినోద్ రెవిన్యూ సిబ్బంది కలిసి అక్రమనకు గురైన స్థలాన్ని సాకే హరి పరిశీలించారు. 143,144 సర్వే నంబర్లను సర్వే చేసి అక్రమన గురైన గిరిజనుల దారిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయడం జరిగింది.ఎస్సీ,ఎస్టీలకు వివిధ రకాల భూ సమస్యలు అనేక ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోక ఉన్నాయని వాటిపై తక్షణమే న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఎస్సీ,ఎస్టీ సంఘాల జే ఏ సీ సీనియర్ నాయుకులు కోనాపురం ఎర్రిస్వామి. పాల్తూరు ఆనంద్ రాజు.దిలీప్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణం కోసం

# వైయస్ ప్రకాష్ రెడ్డి 50 వేలు విరాళం



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 05 :** పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గాన స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త విరాళాన్ని అందించారు. శుక్రవారం స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజుకు ప్రముఖ పారిశ్రామికవేత్త వైఎస్ ప్రకాష్ రెడ్డి తన నివాసం వద్ద రూ.50వేల మొత్తాన్ని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వైయస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ -19 విపత్తు లలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం చేసిన సేవలు,అంధత్వ నివారణ కోసం కార్నియా సేకరణ (నేత్రదానం),విద్య,వైద్య,పర్యావరణ సంరక్షణ రంగాలలోనూ విశిష్ట సేవలకు,స్నేహిత అమృత హస్తం సేవల విస్తృతికి భవన సముదాయం అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు నావంతు బాధ్యతగా ప్రస్తుతం ఈ విరాళం అందజేస్తున్నానని,భవిష్యత్ లో ఈ సంస్థకు మరింత సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భవన నిర్మాణంలో భాగస్వాములు వైయస్ ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు మాల్యాద్రి,తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనిద్దీన్





పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 05 :** పులివెందుల అర్బన్ పెద్దరంగాపురం ప్రాంతంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న డ్రైడేలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనిద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి గృహాలను పరిశీలించి, పరిసరాలలో దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడం ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు.డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ గారు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వారానికి ఒక రోజు డ్రై డే పాటించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చని, ఇంటి లోపల మరియు బయట ఉపయోగించని కంటైనర్లలో, కూలర్‌లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్:ఖాజా మౌనిద్దీన్ తెలిపారు.సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలను రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలిపారు.ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, శైలజ, ఆశా కార్యకర్త పద్మ పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులుగా దరఖాస్తు ఆహ్వానం

### ప్రిన్సిపల్ డా.బి. శ్రీనివాసులు

పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 05 :** పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.బి. శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కళాశాలలో మౌఖిక పరీక్షతోపాటు డెమో నిర్వహించి త్రిసభ్య కమిటీ ఎంపిక ద్వారా నియామకాలు జరుగుతాయన్నారు. స్టాటిస్టిక్స్, ఫిజికల్ డైరెక్టర్ సబ్జెక్టులలో ఖాళీలు ఉన్నాయన్నారు.ఈ పోస్టులకు పీజీ డిగ్రీలో 55% నెట్,సెట్, పి.హెచ్. డి,బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.ఎస్.ఎస్ విద్యార్థినుల వితరణ.







పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 05 :** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగము ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరము నల్లపురెడ్డి పల్లెలో నిర్వహించడం జరిగిందని కళాశాల డా.బి.శ్రీనివాసులు తెలిపారు.ఎన్.ఎస్.ఎస్ పి.ఒ.ఎన్.శ్రీనివాసుల రెడ్డి సారధ్యంలో 50 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శిబిరంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందులో భాగంగా వివిధ రకాల పిచ్చి మొక్కలను, చెట్లను పెరికివేసి, మురికితో కూడిన పరిసరాలను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎస్ ఆసుపత్రి డా.ఎస్.ఖాజా మౌనుద్దీన్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఒ, డా.ఎం.బాలాజీ, మెడికల్ ఆఫీసర్, పి.హెచ్.సి మరియు సిబ్బంది మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.సి.బాలనారాయణ,ఆనందరావు, జ్యోత్స్న పాల్గొన్నారు. ఆసుపత్రి సిబ్బంది వాలంటీర్లకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

# పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో బీటెక్ రవి

### మంత్రి లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ దీటుగా



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 05 :** ఎమ్ జె పి ఏ పి సి స్కూల్ మెగా పి టి ఎమ్ సమావేశంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి పాల్గొన్నారు. ?పులివెందుల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను ప్రస్తుత ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల మున్సిపాలిటీ లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని, కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ దీటుగా తయారవుతున్నాయని అన్నారు.?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందుతోంది. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం మనది.” విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పాఠశాలలను నేడు అన్ని వసతులతో తీర్చిదిద్దుతున్నాం.అని తెలిపారు. గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. నాడు నిధులు లేక, వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. కానీ నేడు ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక పాఠశాలలకు మహర్దశ పట్టింది.”తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభను కనబర్చాలి

### తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థుల చదువుకు ప్రభుత్వం అండగా

### పులివెందుల టిడిపి ఇంచార్జి బీటెక్ రవి





తొండూరు **కదిలించే వార్త డిసెంబర్ 05 :** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యా వ్యవస్థలో గొప్ప మార్పులు తెస్తున్నారని బిటెక్ రవి పేర్కొన్నారు. శుక్రవారం తొండూరు మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన మెగా పి టి ఎమ్ సమావేశంలో బిటెక్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభను కనబర్చాలి విద్యార్థులను బలవంతంగా చదువుపై రుద్దకుండా చదువుతో పాటు వారు ఏ రంగంపై ఆసక్తి ఉన్నారో వాటి వైపు అడుగులు వేసే విదంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. మన జిల్లాకే చెందిన శ్రీ చరని మహిళలల ప్రపంచ కప్ లో ప్రతిభ కనబర్చి మన జట్టు కప్ గెలుచేందుకు తన వంతుగా కృషి చేసింది ఆమె మన జిల్లాకు చెందడం మనకు గర్వకారణం. మన విద్యార్థులు కూడా దేశం, రాష్ట్రం గర్వించే స్థాయికి ఎదగాలి ప్రభుత్వం పాఠశాలల్లో ‘స్మార్ట్ కిచెన్స్’ ఏర్పాటు చేసి, పిల్లలకు పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. విద్యార్థుల్లో ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంచేందుకు ‘మాక్ అసెంబ్లీ’ నమూనా అసెంబ్లీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. పేదరికం చదువుకు అడ్డుకాకూడదని ‘తల్లికి వందనం’ పథకం ద్వారా విద్యార్థుల చదువుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ప్రభుత్వం తల్లికి వందనం ఇస్తుందిలి చదువు పూర్తవ్వగానే ఉద్యోగాలు వచ్చేలా విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ‘స్కిల్ డెవలప్‌మెంట్’ నైపుణ్యాభివృద్ధి నేర్పిస్తున్నాం. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను వాడుకొని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని కోరుతున్న. సీఎం చంద్రబాబు పులివెందులకు వచ్చే లోపే ముఖ్యమంత్రి ని కలిసి పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కొరతను. తొండూరులో కొత్తగా నిర్మిస్తున్న మహత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను త్వరలోనే నిధులు మంజూరు చేయించి పూర్తి చేస్తామని తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం అందరి బాధ్యత

### మున్సిపల్ కమిషనర్ రాముడు





పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 05 :** ప్లాస్టిక్ రహిత సమాజం మనందరి బాధ్యతని పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు స్థానిక మెయిన్ రోడ్డు నందు గల ,హోటళ్లు, కూరగాయల బండ్ల నుండి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను మరియు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే సదరు అంగడి లైసెన్సులను రద్దు చేసి అపరాధ రుసుము విధిస్తామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరు డి సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా భూమిలో కలసిపోయే విస్తరాకు ప్లేట్స్, మట్టిపాత్రలు, పేపరు, క్లాతబ్యాగ్స్, స్టీల్‌ప్లేట్‌లు వాడుతూ ప్రతి ఒక్కరి బాధ్యతగా పర్యావరణాన్ని రక్షించాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది హోటల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే పరిష్కారం ప్రజా దర్బార్లో బిటెక్ రవి





పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 05 :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా పులివెందుల టీడీపీ కార్యాలయం వేదికగా టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పులివెందుల నియోజకవర్గం నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను విన్నవించారు. ప్రజల వినతులను స్వీకరించిన బిటెక్ రవి , వెంటనే స్పందిస్తూ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పులివెందులలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు తలుపులు తెరిచే ఉంటుందని, తారతమ్యం లేకుండా ప్రజాసేవే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందుల ప్రజలు తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ చూపుతున్నారని, రానున్న స్థానిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిచి తెలుగుదేశం పార్టీ జెండా పాతుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్భా పాఠశాలలో

# ఘనంగా తల్లిదండ్రుల టీచర్ల సమావేశం

### విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గురుకుల పాఠశాలలు బలమైన పునాదులు

### ముఖ్య అతిథిగా హాజరైన తుంగభద్ర ప్రాజెక్టు హెచ్.ఎల్.సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి





సింహాద్రిపురం **కదిలించే వార్త డిసెంబర్ 05 :** సింహాద్రిపురం మండలంలోని నిడెల్ల కస్తూర్భా గురుకుల పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూలి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గురుకుల పాఠశాలలు బలమైన పునాదులు వేస్తున్నాయని కొనియాడారు. విద్యార్థుల పురోగతి కోసం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఇద్దరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. పాఠశాలలోని వసతులను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో మానసిక మరియు శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా యోగా మరియు క్రీడలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, ఈ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను జాగ్రత్తగా గమనించాలని హితవు పలికారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం



సింహాద్రిపురం **కదిలించే వార్త డిసెంబర్ 05 :** సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం కు మెగా పీటీఎం 3.0 పులివెందుల నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డి ఆర్ డి ఏ పిడి భాగ్యలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసల రెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్ ఈ ఓ 1 ఖాదర్ భాషా , ఎంఈఓ 2 శారద హాజరైనారు. స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ ఏ సతీష్ ప్రభు కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది .ఈ సమావేశంలో వక్తలు ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత నిచ్చి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి విలువలు కలిగిన విద్యనభ్యసించి సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వగలిగే స్థాయికి ఎదగాలని కోరారు. 10వ తరగతి విద్యార్థులు 100 రోజుల ప్రణాళిక ప్రకారం శ్రద్ధగా చదివి మంచి మార్కులతో పాస్ కావాలని చెప్పారు.డి ఆర్ డి ఏ పి డి పాఠశాల ఆవరణలోని సెంట్రల్ కిచెన్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు

# పాఠశాలలు బలమైన పునాదులు

### అచ్చవెల్లి లో ఘనంగా తల్లిదండ్రుల టీచర్ల సమావేశం



పులివెందుల రూరల్ **కదిలించే వార్త డిసెంబర్ 05 :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్చవెల్లి లో ఘనంగా తల్లిదండ్రుల టీచర్ల సమావేశం నిర్వహించారు. శుక్రవారం పులివెందుల మండలంలోని అచ్చవెల్లి గ్రామం లోని జడ్పీహెచ్‌ఎస్,ఎమ్ పి పి ఎస్ పాఠశాలల లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ప్రధానోపాధ్యాయులు వెంకట నాయుడు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, మధుసూదన్ రెడ్డి ల పర్యవేక్షణ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నకు అచ్చవెల్లి గ్రామ సర్పంచ్ రమీజ ఎస్ ఎమ్ సి చైర్మన్లు షరీఫ్, మంజుల,పంచాయతీ సెక్రటరీ జ్యోతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సూర్యుడు నాయక్, శ్రీనివాసులు, బాలయ్య, నాగరాజు నాయక్, విజయలక్ష్మి,జార్జ్ విద్యార్థులు, పాల్గొన్నారు ముందుగా తల్లిదండ్రులను విద్యార్థులు పూలను చల్లుకుంటూ పాఠశాల లోనికి ఆహ్వానం పలికారు.ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు వెంకట నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాలలు బలమైన పునాదులు వేస్తున్నాయని, విద్యార్థుల పురోగతి కోసం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఇద్దరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. 10 వ తరగతి పిల్లలకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పిల్లలను ప్రతిరోజూ ఉదయం 8గంటలకు పాఠశాల కు పంపాలని సాయంత్రం 5వరకు క్లాసులు ఉంటాయని, అలాగే తల్లిదండ్రులు గా మీరు భాద్యత తీసుకొని వారిని ఇంటిదగ్గర చదివించాలని కోరారు. పాఠశాల లో విద్యార్థులు చక్కటి రంగవల్లులు వేసి వాటిని వివిధ రకాల పూలతో అలంకరించారు. ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర లు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, ఈ విషయంలో తల్లిదండ్రులు,పిల్లలను జాగ్రత్తగా గమనించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమం లో చివరిగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ సహపంక్తి గా డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం ని తినడం జరిగింది.



# పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి

### పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో ముఖ్య అతిగా పేర్ల శేషారెడ్డి





వేముల **కదిలించే వార్త డిసెంబర్ 05 :** ఎమ్ జె పి ఏ పి బి సి స్కూల్ మెగా పి టి ఎమ్ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి సోదరుడు పేర్ల శేషారెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేముల మండలం కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల జరిగిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో ముఖ్య అతిగా పేర్ల శేషారెడ్డి మరియు స్టూడెంట్స్ పేరెంట్స్ అండ్ టీచర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన విద్యార్థులు కూడా దేశం, రాష్ట్రం గర్వించే స్థాయికి ఎదగాలి ప్రభుత్వం పాఠశాలల్లో ‘స్మార్ట్ కిచెన్స్’ ఏర్పాటు చేసి, పిల్లలకు పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. విద్యార్థుల్లో ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంచేందుకు ‘మాక్ అసెంబ్లీ’ నమూనా అసెంబ్లీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. పేదరికం చదువుకు అడ్డుకాకూడదని ‘తల్లికి వందనం’ పథకం ద్వారా విద్యార్థుల చదువుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ప్రభుత్వం తల్లికి వందనం ఇస్తుంది చదువు పూర్తవ్వగానే ఉద్యోగాలు వచ్చేలా విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ‘స్కిల్ డెవలప్‌మెంట్’ నైపుణ్యాభివృద్ధి నేర్పిస్తున్నాం. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను వాడుకొని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకు సిబ్బంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పండిస్తే లాభం్ణ తింటే ఆరోగ్యం



తొండూరు **కదిలించే వార్త డిసెంబర్ 05 :** ఇటీవల కాలంలో ప్రజలు ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ చూపుతున్నార్ను దీంతో పోషక విలువలు ఎక్కువగా ఉండే చిరుధాన్యాల వినియోగం పెరిగింద్ని గతంతో పోలిస్తే వీటికి మార్కెట్లో మంచి ధర లభిస్తుండడంతో వీటి సాగు పై రైతులు ఆసక్తి చూపుతున్నార్ను నీటి అవసరం అంతగా లేకపోవడం,సాగు ఖర్చులు తక్కువగా ఉండటం కూడా కలిసోచ్చి చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెరుగుతోంద్ని ఇవీ ప్రయోజనాలు వారి,గోధుమ పంటలతో పోలిస్తే చిరుధాన్యాల సాగు ఖర్చు చాలా తక్కువ్న నీటి అవసరం కూడా అంతగా ఉండద్ను జొన్న ఎకరాకు 15 నుంచి 17 క్వింటాల దిగుబడి ఇస్తుంద్ని 105 నుంచి110 రోజుల్లో పంట కూతకు వస్తుంద్ని సజ్జ ఎకరాకు 12 నుంచి 14 కింటాలు దిగుబడి ఉంటుంద్ని 80 నుంచి 85 రోజుల్లో కోతకు వస్తుంద్ని కొర్రలు 70 నుంచి 75 రోజుల్లో కోతకు వస్తాయ్ని హెక్టారుకు 20 నుంచి 25 టన్నుల వరకు ఉంటుంద్ని సేంద్రీయ ఎరువులతోనే సాగు చేయవచ్ను

## పోతుకుంట గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు

# మొక్కల నాటిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు




ధర్మవరంబీ **కదిలించే వార్త డిసెంబర్ 05 :** మండల పరిధిలోని పోతుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ మొక్కలు నాటడం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎ. నాగవేణి , ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లో మొక్కలు నాటుతూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి డా. డి. మల్లికార్జున మార్గనిర్దేశంలో వాలంటీర్లు సచివాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్డిటి పాఠశాల వద్ద మొక్కలు నాటారు. అటవీ శాఖ అధికారులు గిరీష్ , అక్కులప్ప వాలంటీర్లతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన హనుమంతనప్ప (ప్రాంతీయ డైరెక్టర్, ఆర్డిటి ధర్మవరం) శ్రీనివాసులు (ఏటీ ఎల్ ధర్మవరం %-% ఆర్ డి టి) చెట్ల ప్రాముఖ్యత , గ్రామ హరితవాతావరణం అవసరాన్ని ప్రజలకు వివరించారు. అటవీశాఖ అధికారులు, అతిథులు, గ్రామ ప్రజలు , వాలంటీర్ల సహకారంతో ఐదవ రోజు కార్యక్రమం సార్థకంగా పూర్తయింది అయినందుకు ప్రిన్సిపాల్ సురేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సరస్వతి దేవిని ఆరాధిస్తేనే లక్ష్మీదేవి దరి చేరుతుంది

## తల్లిదండ్రుల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి



సింహాద్రిపురం **కదిలించే వార్త డిసెంబర్ 05 :** చదువుల తల్లి సరస్వతీ దేవి పై దృష్టి పెట్టి విద్యను అభ్యసించడం ద్వారానే లక్ష్మీదేవి దరి చేరుతుందని పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి లోని పాఠశాల యందు ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాలు సాధ్యమవుతాయని ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు మరియు ఇంజనీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య తదితరులు అభ్యసించి భారతదేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించారు. అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లల ఆలోచన విధానాలను అర్థం చేసుకొని నైతిక విలువలను మరియు విద్యా విలువలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఆధునికతను అందిపుచ్చుకుంటూ మొబైల్ ఫోన్ భూతాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చు

## పులివెందుల ఎంపీడీవో కృష్ణమూర్తి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 05 :** విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాలు సాధ్యమవుతాయని పులివెందుల ఎంపీడీవో కృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల మండలం ఆర్ తుమ్మలపల్లి లోని శ్రీ శారద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యందు ఎంపీడీవో కృష్ణమూర్తి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు శివశంకర్, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ చంద్రకళ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పిల్లలను మొబైల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని, ఆరోగ్య సంరక్షణ కొరకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు ప్రాధాన్యతనివ్వాలని తెలియజేశారు. అసిస్టెంట్ హరి ఓబుల్ రెడ్డి, మహిళా పోలీస్ నీలిమ, ఆదిత్య బిర్లా ఎగ్జిక్యూటివ్ సైలేంద్ర కుమార్, పంచాయతీ సెక్రటరీ గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్స్ కి అనుసంధానంగా స్మార్ట్ ఫామ్స్

## ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్



తొండూరు **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు ఉన్న పౌష్టిక ఆహారాన్ని అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ కి నాణ్యమైన రసాయనాలు లేని పకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలను ఆకుకూరలను నిత్యం సరఫరా చేయడానికి కావలసిన సాధ్యాసాధ్యాలను ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు శుక్రవారం ఆయన తొండూరు మండలం లోని తొండూరు, బూచుపల్లి, బోడివారి పల్లె ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన న్యూట్రిషన్ తో కూడిన ఆహారాన్ని అందించడానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులను సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ కి అందిస్తామని రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి భరత్, ఎన్ఎఫ్ఐ సిబ్బంది ,రైతు శాస్త్రవేత్తలు, ఐ సి ఆర్ పి లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం టిఎన్ఎస్ఎఫ్...

## జిల్లా వ్యాప్తంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ సందర్శన...




కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన వసతుల పై త్వరలో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ సందర్శన చేస్తున్నట్లు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్ తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడితు గత ప్రభుత్వం కంటే ఇప్పుడు కూటమి ప్రభుత్వం సంక్షేమ విద్యార్థులకు మెరుగైన వసతులకు పెద్ద పీట వేసిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రతినిత్యం విద్యాశాఖ పైన ప్రత్యేక శ్రద్ధవహిస్తూ ఎప్పటికప్పుడు విద్యా అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా వున్నా ఎస్సి, ఎస్టీ, బిసి హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం నిధులు, వాటి అభివృద్ధి పై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని వారికి సంబందించి పర్యవేక్షణ ఉండేవిధంగా నిరంతరం కృషి చేస్తున్నారాన్నారు. కాస్మోటిక్ చార్జెస్, హాస్టల్ మెయింటనెస్ నిధులు, మెస్ బిల్లులు మునపిటి కంటే ఎక్కువ అందిస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత శాఖలను అప్రమత్తం చేస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం విద్యాశాఖ మంత్రి కృషి చేస్తున్నదన్నారు. విద్యార్థుల భద్రత, భోజనం నాణ్యత, ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం పై ఎలాంటి రాజి ఉండకుండా త్వరలో కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ బృందం క్షేత్రస్థాయిలో సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చేతన్ కుమార్ రెడ్డి, అధికార ప్రతినిధి సిద్ధార్థ రాయల్, కార్యదర్శులు అక్షయ్ కుమార్ రెడ్డి, రమేష్, జమ్మలమడుగు అధ్యక్షుడు మహేష్, వైవియు ఇంచార్జ్ అమృత్, అధ్యక్షుడు భరత్ సింహా, నాయకులు అబ్దుల్, హరి, సాదిక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రజా ప్రతినిధులు పదవులు అనుభవిస్తూ..

# అభివృద్ధి చేయకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

## టిడిపి నాయకులు బోనం శిలాస్, ఒలిసి గాండ్ల సుబ్బరాయుడు




కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** కడప నగరంలో వైకాపా స్థానిక ప్రజా ప్రతినిధులు పదవులు అనుభవిస్తూ ఏ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనకుండా, ప్రజల పక్షాన వివక్ష చూపిస్తూ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ముందుకు సాగుతున్న తరుణంలో టిడిపి ప్రభుత్వము అధికారం చేపట్టినప్పటి నుండి స్థానిక డివిజన్ ఇంచార్జిలు ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు నగర అధ్యక్షులు సూచనల మేరకు ప్రతి డివిజన్లో ఉన్న సమస్యలపై వెంటపడి చేయడమే మా పని అని టిడిపి నాయకులు బోనం శిలాస్ ఒలిసి గాండ్ల సుబ్బరాయుడు అన్నారు. శుక్రవారం మీ సందర్భంగా కడప నగరం నగర అధ్యక్ష కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ కడప నగరం అన్ని డివిజన్లో ఎక్కడెక్కడైతే ప్రజలకు ఉన్న సమస్యలైతేనేమి, రోడ్డు నిర్మాణలు లేని ప్రాంతాలయితేనేమి, మురికి కాలువలు లేని విధులలో అయితేనేమి అన్ని డివిజన్లో సమాన నిష్పత్తిలో మున్సిపల్ కార్పొరేషన్ సహకారం లేకుండా ఉన్నప్పటికీని చేతనైన మట్టుకు రోడ్డు వేసే విషయంలో అయితేనేమి మురుగు కాల్వ నిర్మాణాలు చేపట్టే విషయంలో అయితేనేమి అక్రమ కబ్జాలను అరికట్టే విషయంలో,శాంతి భద్రతలను కాపాడే విషయంలో, గంజాయి రహిత కడపగా తీర్చిదిద్దే విషయంలో, అహర్నిశలు శక్తి వంచన లేకుండా శాయ శక్తుల పని చేస్తుంటే ఈ వైకాపా నాయకులు అది చూసి ఓర్వలేక చీటికిమాటికి ఏం డెవలప్మెంట్ చేశారని చలోక్తులు మాట్లాడుతున్నారు. ఇది ఏమాత్రం మంచి పద్ధతి కాదు చేతనైతే తమరు కూడా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలే గాని అలా చేయకుండా ఎమ్మెల్యే ని జిల్లా అధ్యక్షున్ని నగర అధ్యక్షుణ్ణి విమర్శించడం మంచిది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నగర కార్యదర్శి కోనేటి వెంకటేశు, 32వ డివిజన్ ఇంచార్జి అర్జున్, 42వ డివిజన్ ఇంచార్జ్ అఫ్జల్ పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,

రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్న కారణంగా జిల్లా లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే కొన్ని జాగ్రత్తలు పాటించాలని

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి



అనంతపురం, వైద్యం,**కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** స్క్రబ్ టైపస్ వ్యాధి ముఖ్యంగా రికెట్ సియా అను బ్యాక్టీరియా ( సూక్ష్మ క్రిమి) వలన వచ్చునని ఈ బ్యాక్టీరియా మైట్స్ ( పిడుదులు , చిడుములు ) యందు ఉండునని , ఈ వ్యాధి లక్షణాలు, లో ముఖ్యంగా తీవ్ర తలనొప్పి, జ్వరము, తీవ్ర వంటి నొప్పులు ఉంటాయని, శరీరము మీద దద్దుర్లు, కళ్ళకలక వంటి లక్షణములు ఉంటాయని చర్మము పై మైట్ లార్వా కుట్టినచోట నొక్కబడినట్లు ఎర్రటిపుండు ఏర్పడి నల్లని పెచ్చులతో కూడి ఉంటుందని, ఈ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదని,తెలిపారు అలాగే మనము తీసుకోవలసిన జాగ్రత్తలు లో ముఖ్యంగా మనం నివసించు ప్రాంతాలలో ఎలుకలు, చుంచు చిట్టి ఎలుకలు, పందికొక్కులను నిర్మూలించాలని, ఎలుకల లపై నివసించు మైట్స్ కు సంబంధించిన లార్వాలు, నేల గడ్డి ఎందు ఉండునని ఎలుకలు సంచరించు ప్రాంతముల యందు నేలపై,గడ్డిపై నిద్రించుట కూర్చోనుట చేయరాదని, ఇళ్ల చుట్టూ ప్రక్కల నున్న, గడ్డి గుబుర్లను తొలగించి కన్నములు పూడ్చవలెనని, ఈ స్క్రబ్ టైఫెస్ వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే సులభంగా నయమవుతుందని, తెలిపారు, ఈ లక్షణాలు కనపడిన వెంటనే సమీప పి హెచ్ సి, సి హెచ్ సి, సెంటర్లను సంప్రదించాలని పిలుపునిచ్చారు, ఎలిసా రాపిడ్ టెస్టులు అందుబాటులో ఉంచడం డాక్సీ సైక్లిన్,అజిత్రోమైసిన్ నిల్వలు సమీక్షించి అందుబాటులో ఉంచడం పాజిటివ్ కేసులు నమోదైన ప్రాంతాల్లో తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు, అలాగే పాఠశాలలు హాస్టల్లో గ్రామసభల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సచివాలయాల్లో కలిసి, ఇండ్ల చుట్టూ పొదలు తొలగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు, ఇళ్ల చుట్టూ ఉన్న పొదలు గడ్డి చెత్త ముక్కలను తొలగించాలని పోదులు గడ్డి ప్రాంతాల్లో పనిచేసేటప్పుడు ఫుల్ స్లీవ్ బట్టలు ధరించాలని నేలపై నేరుగా కూర్చోకూడదు పడుకోకూడదు పిల్లలు వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పై జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,ప్రస్తుతం అనంతపురం జిల్లాలో ఎటువంటి స్క్రబ్ టైపస్ కేసులు నమోదు కాలేదని ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థిని విద్యార్థులు ప్రపంచం గర్వించేలా ఎదగాలి

## ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి




కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** విద్యార్థి విద్యార్థు లు ప్రపంచం గర్వించల ఎదగాలని ఉత్సాహంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో ప్రభుత్వ విప్, కడప శాసన సభ్యురాలు ఆర్. మాధవి రెడ్డి విద్యార్థులకు శుక్రవారం పిలుపునిచ్చారు. నగరంలోని స్థానిక గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. తొలుత ఎమ్మెల్యేకు విద్యార్థులు,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఘనంగా స్వాగతం పలికారు. చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించాలన్నా, ప్రపంచం గర్వపడేలా ఎదగాలన్నా కష్టపడి చదవడమే విద్యార్థుల ముందు ఉన్న ఏకైక మార్గమన్నారు. నిరంతరం క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగి, అనుకున్నలక్ష్యాలను సాధించేందుకు తపనతో, ఇష్టపడి, కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తమ పిల్లలు ఏమి చదువుతున్నారు? ఎలా చదువుతున్నారు అనే విషయాల పట్ల ప్రతిక్షణం ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు కావాలన్నారు. ఉపాధ్యాయులు కూడా తరగతి లోని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి సందేహాలు నివృత్తి చేసి పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. తల్లిదండ్రులు నామమాత్రంగా సమావేశానికి రావడం తనకు ఎంతో నిరాశ కలిగించిందన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్ల నేడు కొన్ని పాఠశాలల్లో అడ్మిషన్లు లభించడం కష్టతరంగా మారిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ను ఎమ్మెల్యే పరిశీలించి అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రఫిక్ అహ్మద్, పాఠశాల ఉపాధ్యాయురాలు నాగమణి, ఏపీ లేబర్ వెల్ఫేర్ డైరెక్టర్ లోమడ చంద్రమోహన్ రెడ్డి, కడప నగర టిడిపి అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, పాలకొండ్రాయుడు దేవస్థానం చైర్మన్ రెడ్డయ్య యాదవ్, టిడిపి యువ నాయకులు ఒలిసకాండ్ల సుబ్బరాయుడు, టిడిపి నగర్ ఉపాధ్యక్షులు బోనం శిలాస్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏపీపీ టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కు మద్దతు

## రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి





కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** కడప రీజియన్ నందు గత 6 నెలలుగా డీపీటీఓ సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగస్తులను వేధింపు చర్యలకు గురి చేస్తున్నారు. అసోషియేషన్ ప్రతినిధులుగా అనేక వినతిపత్రాలు సమర్పించినా ఎ మాత్రం స్పందించకుండా మౌనం వహిస్తున్నారు. వీరి సమస్యలకు మద్దతుగా రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి మంగళవారం మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు సంఘంగా మెమొరాండం సమర్పిస్తే కనీసం చర్చలకు కూడా పిలువకుండా సమస్యలు పరిష్కరించలేదన్నారు. కేంద్ర కార్యాలయ ఆదేశాలను పూర్తిగా పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగస్తుల హక్కులను కాలరాస్తున్నారు. సమస్యలు పరిష్కారం కానందున 19.09.2025 న అన్ని డిపోలలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులు చేసి నిరసన తెలియజేసినామన్నారు. 30.10.2025 న అన్ని డిపోలలో ఒకరోజు రిలే నిరాహార దీక్షలు ఏర్పాటు చేసినాము. కానీ డీపీటీఓ మీరు ఏం చేసుకొంటారో చేసుకోండి నేను చర్చలకు పిలువను సమస్యలు పరిష్కరించనూ "అనే తరహాలో వ్యవహరించ డం ఎంతవరకు సమంజసం అన్నారు. అందువల్ల 18.11.2025 నుండి డీపీటీఓ ఆఫీస్ వద్ద నిరవధిక రిలే నిరాహార దీక్షలు నిర్వహించాలని రీజనల్ కమిటీ నిర్ణయించినది. ప్రస్తుత డీపీటీఓ వచ్చినప్పటి నుంచి ఉద్యోగస్తులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కేంద్ర కార్యాలయ ఉత్తర్వులను పాటించరు,డిపో మేనేజర్లు సూపర్వైజర్లు తప్పులు చేస్తే వెనకేసుకుంటూ వస్తూ వారికి మద్దతు తెలిపి వారు చేసే తప్పులకు అడ్డుకట్ట వేయరు. చిన్న చిన్న తప్పులకే సర్క్యులర్ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి విచారణలు చేయకుండా బదిలీలు చేసినారు. రెగ్యులర్ ట్రాన్స్ఫర్స్ విషయంలో నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి ఉద్యోగస్తులకు అన్యాయం చేసినారు. మహిళలకు చైల్డ్ కేర్ లీవులు సరిగా ఇవ్వకుండా వేధింపు చర్యలు చేసినారు. క్రింద లెవెల్ అధికారులు సూపర్వైజర్లు ఎలాంటి తప్పులు చేసిన నాకు సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. పక్షపాతంతో ఒక యూనియన్ మరొక యూనియన్ కు ఒక న్యాయం చేయడం సరి కాదన్నారు. కడప రీజియన్ డి పి టి ఓ సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగస్తులు వేధింపులకు గురి చేస్తే రాయలసీమ రాష్ట్ర సమితి తరపున అన్ని విధాల పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప రీజినల్ కార్యదర్శి సుధాకర్, మైనార్టీ నాయకులు ఖాదరవల్లి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి

## టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి



వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాల బడి పిలుపు – వికసిత్ ఆంధ్రకు మలుపు కార్యక్రమములో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ రవి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను సాధించడానికి తల్లిదండ్రులు కలలు కంటారని అకలలను నిజం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చదవాలని కోరారు. ఇష్టంతో చదివినప్పుడే భవిష్యత్తులో జీవితం అంధకారం కాకుండా ఉంటుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు మధ్యాహ్న భోజన పథకం కూడ అమలు చేస్తున్నట్లు చెప్పారు. మంచి సదుపాయాలతో ప్రభుత్వ ఉర్దూ ఇంటర్ కళాశాల ఉండడం ప్రతి ఒక్కరూ సంతోషంగా భావించాలని చెప్పారు. ఆధునాతన ల్యాబ్ సౌకర్యం కూడ విద్యార్థులకు ఉందన్నారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అనేక సంస్కరణలను తీసుకొని వస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అందించే సదుపాయాలను, పథకాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్ కళాశాల అభివృద్ధి కోసం టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. ఎంపిటిసి రహంతుల్లా, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి లు మాట్లాడుతూ విద్యార్థులు మధ్యలో చదువును ఆపి వేయకుండా ఉన్నత చదువులు చదవాలని కోరారు. పరీక్ష సమయం దగ్గర పడుతున్నదని కాబట్టి విద్యార్థులు ఎక్కువగా చదువుపైనే దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం క్రీడాల్లో, విద్యలో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలను టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, ఎంపిటిసి రహంతుల్లా ఖాన్, మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, వైసీపీ నేత మటన్ బాబా, కళాశాల కమిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ బాష, మహమ్మద్, గౌస్ బాబా, సుబహన్, దక్కా రమేష్, ఇస్మాయిల్, కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డితో పాటు అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు ప్రపంచం గర్వించేలా ఎదగాలి

## ప్రిన్సిపాల్ మధులత



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** విద్యార్థినిలు ప్రపంచం గర్వించదగ్గ ఎదగాలని బాలికల గురుకుల పాఠశాల ప్రదోన ఉపాధ్యాయురాలు మధులత అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో శుక్రవారం ఈ సందర్భంగా ఆమె సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థినిలకు మార్గ నిర్దేశం చేశారు. పోటి ప్రపంచంలో రాణించాలన్న ప్రపంచం గర్వపడేలా ఎదగాలన్న కష్టపడి చదవాలని చదవడమే విద్యార్థినుల ముందున్న ఏకైక మార్గం అన్నారు. నిరంతరం క్రమశిక్షణ అంకితభావంతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను సాధించేవరకు తపనతో ఇష్టపడి, కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పాఠశాల కమిటీ నెంబర్లు సుంకర కిరణ్, కైపు రామాంజనేయులు టీచర్స్, పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఆధునిక సాంకేతికను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి



వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** ఆధునిక సాంకేతికను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి హజరైనారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదోవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాల ఆకౌంట్ లో రూ 50 వేలును జమ చేస్తానని చెప్పారు. బ్యాంకు లో జమ చేసిన డబ్బులతో వచ్చిన వడ్డీతో ప్రతి ఎడాది పదోతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థుల ప్రోత్సాహనికి ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు. అనంతరం విద్యార్థులకు స్వయం ఎమ్మెల్సీ మధ్యాహ్నం భోజనం వడ్డించారు. అలాగే రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని, రికార్డులను పరిశీలించి విద్యార్థులు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. అలాగే వేంపల్లెలోని నారాయణ పాఠశాలలో, ఉర్దూ గురుకుల పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి ముఖ్య అతిథిగా హజరై విద్యార్థులకు విద్యా పట్ల సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్జేడి శ్యాముల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రాల్గోన్నారు.

# బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని ఓటేసి గెలిపిద్దాం"ు పార్టీ శ్రేణుల పిలుపు



ఆత్మకూర్ **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** 3వ విడత సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికల నామినేషన్ దాఖలు కార్యక్రమం శుక్రవారం ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో ఉత్సాహంగా జరిగింది. గ్రామ సర్పంచ్ స్థానానికి మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు బరిలోకి దిగారు. బీఆర్ఎస్ పార్టీ నుండి తడక నీరజ, కాంగ్రెస్ పార్టీ నుండి నీల విజయలక్ష్మి, బీజేపీ నుండి బలవంతుల ప్రమీలతమ తమ నామినేషన్లను అధికారికంగా దాఖలు చేశారు.నామినేషన్ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై, "బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని ఓటేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.

# అంగన్వాడి ఉద్యోగానికి రాజీనామా సర్పంచ్ బరిలో నిలిచిన మహిళ



ఆత్మకూర్/**కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళగ్రామానికి చెందిన అంగన్వాడి ఆయా తన ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామ సర్పంచ్ బరిలో నిలిచింది. గత 20 సంవత్సరాల నుండి అంగన్వాడి సెంటర్లో ఆయాఉద్యోగం లోచేరి పిల్లలకు వివిధ సేవలందించి నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా సేవలందించాలని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన ఆర్నం ఇందిరా శుక్రవారం రోజు మూడో విడత నామినేషన్ లో చివరి రోజు గ్రామ సర్పంచిగా బరిలో నుంచి తమ అదృష్టాన్ని పరీక్షించుకో పోతుంది. ఏది ఏమైనా గ్రామ సర్పంచ్ గెలిచి నేను గ్రామానికి సేవ చేయన ఉద్దేశంతో తన ఉద్యోగానికి రాజీనామాచేశానని మీ అమూల్యమైన ఓటు వేస్తున్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తులవల్లం విద్యార్థులు

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎమ్. సుబ్రహ్మణ్యం

రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలికల జట్టుకు అండర్/17 కేటగిరి నందుఎంపిక ఎస్. గౌతమి



వరదయ్యపాలెం **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తులవల్లం విద్యార్థులు ఎస్. గౌతమి పొదలకూరులో జరిగిన రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలికల జట్టుకు అండర్/ 17 కేటగిరి నందుఎంపిక అవడం జరిగింది. వీరు ఒరిస్సా... భువనేశ్వర్ నందు జరుగు ఆంధ్రప్రదేశ్ జెట్ తరఫున పాల్గొనడం జరుగుతుంది జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎమ్. సుబ్రహ్మణ్యం కృష్ణాజిల్లా, గన్నవరం జరిగిన రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలుర జట్టుకు అండర్/ 14 కేటగిరి నందుఎంపిక అవడం జరిగింది. వీరు ఒరిస్సా... భువనేశ్వర్ నందు జరుగు ఆంధ్రప్రదేశ్ జెట్ తరఫున పాల్గొనడం జరుగుతుంది. ఈ మెగా పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు. కుమార్ ను ప్రధాన ఉపాధ్యాయులు . జయసుధ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్ శ్యాంబాబు గ్రామస్తులు అభినందించారు.

## విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రుల సహకారం అవసరం

టిడిపి యువ నాయకులు అబ్దుల్లా



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే ఉపాధ్యాయులే కాకుండా వారి తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమని 28 డివిజన్ టిడిపి యువ నాయకులు అబ్దుల్లా అన్నారు. శుక్రవారం కడప నగరంలోని బుచ్చెర స్ట్రీట్ లో నీ ఉర్దూ హై స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో 28 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్దుల్లా మాట్లాడుతూ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి ఆదేశాల మేరకు పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. పిల్లల పాటలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, వారిని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమల్, కరిముల్లా, మాలిక్, రియాజ్, మన్సూర్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుంతలు తక్షణమే పూర్చోండి

పెద్ద పెద్ద గుంతల్లో నిలిచిన వర్షం నీరు

నీటి గుంతలో నిలబడి వైసీపీ నాయకులు నిరసన



కమలాపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** ప్రజలు, వాహనాదారులు చాలా ఇబ్బంది పడుతున్నారంటూ గుంతలు పూర్చండి అంటూ వైసీపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నీటిలో నిలబడి నిరసన తెలిపారు గుంతల్లో ఉన్న నీటిలో పట్టణంలోనికి వెళ్లే ప్రధాన రహదారి పై ఉన్న గుంతలను తక్షణం పూడ్చాలని వైఎస్సార్ సీపీ జిల్లా రైతు అధ్యక్షులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న పెద్ద పెద్ద గుంతల్లో నిలిచిన వర్షం నీటిలో వైఎస్సార్ సీపీ నాయకులు నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా క్రాస్ రోడ్డు ఆర్చితో పాటు అప్పాయపల్లె డివైడర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్, రిజిస్ట్రార్, ఫైర్, అగ్రికల్చర్, పోలీస్ స్టేషన్, సబ్జైలు, కోర్టు, సచివాలయం తదితర కార్యాలయాల సముదాయం ఎదుటే పెద్ద పెద్ద గుంతలున్నాయని, నిత్యం ఏదో పనిపై ఏదో ఒక కార్యాలయానికి వస్తున్న వాహన చోదకులు ఈ గుంతల్లో పడి గాయాల పాలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్రాస్ రోడ్డు ఆర్చి వద్ద ఆటో పల్టీ కొట్టిందని, దీంతో లగేజ్ డ్యామేజ్ జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రమైనప్పటికి నెలల తరబడి గుంతల్లోనే ప్రజలు, ప్రయాణీకులు ఇబ్బందులు, కష్టాలు పడుతూ ప్రయాణీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి తక్షణం గుంతలు పూడ్చాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, మహ్మద్ సాదిర్. జగన్మోహన్ రెడ్డి, కొండారెడ్డి, రామసుబ్బారెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, ఇర్ఫాన్, ఖాజా హుసేన్, సుబ్బన్న మైసూరారెడ్డి, దాసరి సురేష్, విజేంద్రారెడ్డి, శివ క్రిష్ణారెడ్డి. విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ, సౌకర్యాలపై లోక్ సభలో ప్రైవేటు బిల్లులను ప్రవేశ పెట్టిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



వరంగల్ **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** మహిళల రక్షణ, సౌకర్యాలు, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో రెండు కీలక ప్రైవేట్ బిల్లులను ప్రవేశపెట్టారు. మూడు దశాబ్దాల తర్వాత తెలంగాణ నుంచి ఒక మహిళా ఎంపీ ఇలాంటి ప్రత్యేక బిల్లులను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఉద్యోగ రంగంలో నెలసరి సమయంలో మహిళలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటు గదులు, శుభ్రమైన రెస్ట్‌రూములు, తగిన ఆరోగ్య వసతులు కల్పించేందుకు చట్టపరమైన నిబంధనలు తప్పనిసరి చేయాలని మొదటి బిల్లులో డా. కావ్య ప్రతిపాదించారు. మహిళల ఆరోగ్యం, ఉద్యోగ ఉత్పాదకత, భద్రత దృష్ట్యా ఈ చర్య అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. ఇక రెండో ప్రైవేట్ బిల్లులో ఒంటరి మహిళలు, వితంతువులు, ఆపన్నస్థితిలో ఉన్న స్త్రీలకు ప్రభుత్వంచే అత్యవసర సహాయం, ఆధార వేతనాలు, గృహ భద్రత, సామాజిక సంక్షేమ చర్యలు తక్షణం అందేలా ప్రత్యేక విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ రెండు బిల్లులను లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించగా, మహిళా సాధికారత దిశగా ఇది మరొక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. వరంగల్ ఎంపీ ప్రవేశపెట్టిన ఈ బిల్లులు దేశవ్యాప్తంగా మహిళా సంక్షేమానికి మార్గదర్శకంగా ఉండనున్నాయని మహిళ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# చంద్రబాబు అసమర్థత వల్లే రైతుల ఆత్మహత్యలు

సినిమా టికెట్లకిచ్చే మద్దతు ధర.. రైతు పండించిన పంటకు ఇవ్వలేరా?

అరటి రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలో అన్నదాతల దుస్థితికి నిదర్శనం

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

వెల్లుట్లలతో రైతు నాగలింగం అంత్యక్రియల్లో అనంత, శైలజానాథ్

కుటుంబ సభ్యులకు ఓదార్పు.. అండగా ఉంటామని భరోసా

రైతు నాగలింగం ఆత్మహత్యను వక్రీకరిస్తారా? : శైలజానాథ్

కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్







పుట్లూరు (అనంతపురం జిల్లా) **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** ముఖ్యమంత్రి చంద్రబాబు అసమర్థత కారణంగానే రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ఇచ్చే ఈ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అరటి ధరలు అమాంతం పడిపోవడంతో పంట సాగుకు చేసిన అప్పు తీర్చే మార్గం లేక శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం గురువారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం ఉదయాన్నే మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఎల్లుట్ల గ్రామానికి వెళ్లి రైతు నాగలింగం కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలోని అన్నదాతల దయనీయ పరిస్థితిని ప్రతిబింబిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతాంగం అష్టకష్టాలు పడుతోందని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక నష్టాలపాలై.. అప్పులబారి నుంచి బయటకు వచ్చే మార్గం లేక దయనీయ స్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1996 నుంచి 2004 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో జిల్లాలో రైతుల వలసలు, ఆత్మహత్యలు అధికంగా జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ అలాంటి పరిస్థితి వస్తోందని తాము హెచ్చరిస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాను ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని ముఖ్యమంత్రి నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎన్నో సార్లు విజ్ఞప్తి చేశామని, అయినా రైతులను ఆదుకునే చర్యలు తీసుకోలేదన్నారు. అరటి రైతు నాగలింగం ఆత్మహత్యను కూడా ప్రభుత్వం వక్రీకరిస్తుండడం బాధాకరమన్నారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ప్రకటించే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు రైతు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించలేరా? అని ప్రశ్నించారు. "మీ నిర్లక్ష్యం, మీ అసమర్థత, దద్దమ్మ ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు" అని ధ్వజమెత్తారు. రైతు నాగలింగం మృతదేహానికి చట్టానికి విరుద్ధంగా పోస్టుమార్టం నిర్వహించి పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని తెలిపారు. రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ తరఫున పోరాటం చేస్తుందని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. చావు పరిష్కార మార్గం కాదని, కుటుంబాలను అనాథలు చేసి వెళ్లిపోవద్దని కోరారు. కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి ఈనెల 8వ తేదీన కలెక్టరేట్ లేదా జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని తెలిపారు.

### రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రభుత్వం రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైజలనాథ్ కోరారు. రూ.25 లక్షల పరిహారం అందించాలన్నారు. అరటి పంటకు ధరల్లేక రైతు ఆత్మహత్య చేసుకుంటే దాన్ని కూడా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. తమ మాట వినకపోతే ఆర్థిక సాయం కూడా అందదు అంటూ కొందరు బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి పాలనలో ఇన్సూరెన్స్ లేదు, ఇన్‌పుట్ సబ్సిడీ లేదు, అరటి పంటను కొనేవాళ్లు లేరు అని అన్నారు. ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అవుతోందని దుయ్యబట్టారు. అర్ధరాత్రి పోస్టుమార్టం చేసి పంపడం ఏంటని ప్రశ్నించారు. రైతులు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. తక్షణం ప్రభుత్వం అరటి పంటను కొనుగోలు చేయాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కొండ సుబ్బయ్య



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** ప్రభుత్వ పాఠశాలలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన రావాలి కడప నగర ఉపాధ్యక్షులు 15వ డివిజన్ టిడిపి ఇంచార్జి కొండ సుబ్బయ్య పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశించారు. 15వ డివిజన్లోని నిరంజన్ నగర్ ప్రభుత్వ పాఠశాలు అంటే చాలామందికి చిన్నచూపు చూస్తున్నారని ఇకమీదట ఎవరికి అలాంటి భావన కలగకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్య ఐటీ శాఖ మంత్రి మంత్రి నారా లోకేష్ బాబు టీచర్స్ ను ఆదేశించారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని టెక్నాలజీ జోడించి 2029 నాటికి నెంబర్ వన్ స్థాయికి తీసుకొచ్చే బాధ్యత లోకేష్ బాబు అన్నారు. తల్లిదండ్రులుగా మనము పిల్లలకి ఇచ్చే ఆస్తి ముఖ్యంగా చదివేనని దానిలో వారి భవిష్యత్తు ఉంటుందని వారు అన్నారు. పిల్లలపై మన బాధ్యతను మనం నిర్వహించాలి.టీచర్స్ గవర్నమెంట్ మీకు ఇచ్చిన బాధ్యతలో భాగంగా పిల్లలను మన సొంత బిడ్డల చూసుకుంటూ మీకున్న పరిజ్ఞానాన్ని పిల్లలకు బోధిస్తూ వారిని ఉన్నత స్థానానికి తీసుకెళ్లే విధంగా వారిని తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## నేను ఈ పాఠశాలలోనే క్రమశిక్షణ నేర్చుకున్నాను

-విద్యాబుద్ధులతోపాటు క్రమశిక్షణ ఈ వయసులోనే అలవడుతుంది

-తపోవనం హై స్కూల్ మెగా పేరెంట్స్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన రాయల్ మురళి






అనంతపురం, **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** నేను ఈ పాఠశాల విద్యార్థినే... గురువుల నేర్పిన విద్యాబుద్ధులే... సమాజంలో ప్రజలతో ఏ విధంగా ఉండాలి... వారి మన్ననలు ఏ విధంగా పొందాలి అనే విషయాలను ఇక్కడే మా గురువుల వద్ద నేర్చుకున్నాను... ఈరోజు మెగా పేరెంట్స్ మీటింగ్కు ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయులు ఆహ్వానించడం, హాజరు కావడం ఎంతో గర్వంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి పేర్కొన్నారు..అనంతపురం రూరల్ పరిధిలోని తపోవనంలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో రాయల్ మురళి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోపాటు ఆటపాటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు... ఉల్లాసమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా చూడాల్సిన బాధ్యత



ఉపాధ్యాయులపై కూడా ఎంతైనా ఉందన్నారు... అలాగే ఏ విద్యార్థి పట్ల ఉపాధ్యాయులకు కోపం ఉన్నదని, కాస్త అల్లరి చేస్తే వారిపై ఉపాధ్యాయులు చిన్న చిన్న శిక్షలు విధిస్తే దానిని భూతద్దంలో చూడడం మంచిది కాదని తల్లితండ్రులకు రాయల్ మురళి హితవు పలికారు... ఈ పాఠశాలకు గత ఏడాది దాదాపు 50 వేల రూపాయలు విలువచేసే ప్లేట్లు, గ్లాస్ లు అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా గురువులు గుర్తు చేశారు... ఈ ఏడాది నాలుగు సీసీ కెమెరాలను రాయల్ మురళి తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులపై ఆయనకున్న అభిమానం అర్థమవుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరయ్యారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చింది ఘనత వైఎస్ జగన్ దే.

నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** ఇంజనీరింగ్, కోర్సులు చదువుతున్న విద్యార్థులకు 8 త్రైమాసికాల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల్ని కూటమి ప్రభుత్వం చెల్లించకుండా వారిని మోసం చేస్తోందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో విద్యార్థులకు ఫీజులు రాక ఉన్నత విద్య కి దూరం అవుతున్నారని మండి పడ్డారు.విద్యార్థులకు రూ.7800 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పడ్డటంతో ఫీజు మొత్తం చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. గత వైసీపీ హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రతీ క్వార్టర్ ఫీజు ఏ నెలలో ఇస్తున్నారో స్పష్టంగా పత్రికల్లో ప్రకటనలిచ్చి మరీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసారని పేర్కొన్నారు. కూటమి పాలనలో కళాశాల ఖాతాల్లోకి మంజూరు చేస్తామన్నా అవి కూడా చెల్లించడం లేదన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి అయినా బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు సర్టిఫికేట్ లు ఇవ్వక ఉన్నత ఉద్యోగ అవకాశాలు వచ్చినా చిన్న చిన్న పనులు చేసుకునే పరిస్థితికి విద్యార్థులు వెళ్ళటం బాధాకరమన్నారు.మరో వైపు గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో లాగా ఫీజు రీయంబర్స్ మెంట్ వస్తుందన్న భరోసా తో తమ పిల్లలను ఉన్నత చదువులకు చేర్పించిన తల్లిదండ్రులు నేడు ఫీజులు చెల్లించాలని కళాశాలలు ఒత్తిడికి చేస్తుండటంతో ఏమి చేయాలో తెలియక తల్లిదండ్రులు సతమతమవుతున్నారన్నారు.40 ఏళ్ల రాజకీయ అనుభవం,4 సార్లు సీఎం అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు కు విద్యార్థుల కష్టాలు కనపడలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు రహంతుల్లా, శ్రీనివాసులు,కమల్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు 'శక్తి' యాప్ రక్షణ కవచం

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శక్తియాప్ పై గ్రామీణ మహిళల్లో అవగాహన చేసిన కళ్యాణదుర్గం, అనంతపురం రూరల్ సబ్ డివిజన్ల శక్తి టీమ్స్

ఆత్మకూరు, కళ్యాణదుర్గం, రాయదుర్గం మండలాలలో అవగాహన సదస్సులు



అనంతపురం, **క్రైమ్‌కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు...ఈరోజు జిల్లాలో మహిళలు, బాలికల భద్రతే ముఖ్యమని ప్రతి ఒక్కరు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని కళ్యాణదుర్గం, అనంతపురం రూరల్ సబ్ డివిజన్ ల శక్తి టీం బృందాలు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఆత్మకూరు మండలం పంపనూరు తాండా ఎం.పి.యు.పి స్కూలు, యాలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల... కళ్యాణదుర్గం మండలం మాకొడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాయదుర్గం మండలం 74 ఉడేగోళంలోని లిబాస్ గార్మెంట్స్ లోని మహిళలకు 'శక్తి' యాప్ వినియోగం పై అవగాహన చేశారు. 'శక్తి' యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి' యాప్ ఆవశ్యకత, వినియోగం గురించి వివరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి మహిళ, బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 100/ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేసిన వెంటనే పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, 'శక్తి' టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ' మీ మొబైల్ - మీ ఇంటికి" కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోన్న మొబైల్ ఫోన్ల పంపిణీ

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు బాధిత ప్రజలకు ఇళ్ల వద్దకు వెళ్లి ఫోన్లు అందజేస్తున్న ఆయా పోలీసులు



అనంతపురం, **క్రైమ్,కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం పోలీస్ శాఖ చేపట్టిన "మీ మొబైల్ మీ ఇంటికి" సేవ కార్యక్రమం జిల్లాలో రెండవ రోజు విజయవంతంగా కొనసాగుతోంది. ప్రజల భద్రత, కనెక్టివిటీ, కమ్యూనికేషన్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రజలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు వారి ఇళ్ల వద్దకే చేరవేయడం జరుగుతోంది.



జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ..."ప్రజల అవసరాలను గుర్తించి, వారికి సులభతరం చేసే విధంగా పోలీస్ శాఖ పనిచేస్తోంది. కమ్యూనికేషన్ అందుబాటులో ఉండటం భద్రతకు, అత్యవసర పరిస్థితుల్లో సమాచార పరస్పరానికి ఎంతో కీలకం. మీ మొబైల్ %–% మీ ఇంటికి కార్యక్రమం ద్వారా బాధిత ప్రజలకు అందజేయడం మా లక్ష్యం" అని తెలిపారు. రెండవ రోజు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలు, పట్టణాలు, గ్రామాలను సందర్శించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్లు సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధిత ప్రజలకు మొబైల్ ఫోన్లను అందజేశారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ సేవ చేయాలనే భావనతో పోలీస్ శాఖ ఈ కార్యక్రమాన్ని అత్యంత సమగ్రంగా అమలు చేస్తోంది.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకం....

తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పేర్కొన్న ఉపాధ్యాయులు...



సింహాద్రిపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 05 :** సింహాద్రిపురం మోడల్ ప్రైమరీ స్కూల్ నందు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమిష్టి కృషితో నే పిల్లల భవిష్యత్తు ముడిపడి ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సహకారమే మా బలం మీ ప్రోత్సాహంమే మీ పిల్లల విజయానికి సోపానం . పిల్లలలో సామర్థ్యాలు సాధించడం నైతిక విలువలు పెంపొందించడం కేవలం ఉపాధ్యాయుల వల్ల మాత్రమే సాధ్యపడదు ఇది మనందరి బాధ్యత దీనికి మీ పర్యవేక్షణ ప్రమేయం సహకారం ఎంతో అవసరం అని పేర్కొన్నారు .పిల్లల భవిష్యత్తు కోసం మనం అన్ని విధాల కలిసి నడిస్తే అసాధ్యం కూడా సుసాధ్యమవుతుందన్నారు. విద్య ఫలితాలు మెరుగుపడితే ఆ విషయం మనందరిదే అని తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి ఉపాధ్యాయులు అశ్వత్ రెడ్డి, రాజేశ్వరి, యాస్మిన్,లక్ష్మి ,అమర్నాథ్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ , ధాత రామ్మోహన్ రెడ్డి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల తలరాత మార్చగలిగే శక్తి చదువు ఒక్కటే

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, తో కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**





పుట్టపర్తి నియోజకవర్గం, **కదిలించే వార్త డిసెంబర్ 05:** శ్రీ సత్యా సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం :ఆమడ గూరు మండలంలోని మోడల్ స్కూల్, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు ఇస్తుందని తెలిపారు. మన పిల్లల తలరాత మార్చగలిగే శక్తి చదువుతోనే సాధ్యమన్నారు.

పిల్లలకు చదువే ఆస్తి, చదువుతో ప్రతిఒక్కరికి విజ్ఞానం

# ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అమడుగురు **కదిలించే వార్త డిసెంబర్ 05:** అమడగూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో కలిసి ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఈ సందర్భంగా వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలనుండి వినతులు స్వీకరించి వాటికి పరిష్కార మార్గం చూపారు.



# హెూంగార్డులలో ఉత్సాహం నింపిన క్రీడా స్ఫూర్తి!

అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు పరేడ్ మైదానంలో హెూంగార్డులకు ఆటల పోటీలు ఉల్లాసభరితంగా నిర్వహణ..



రాయచోటి, క్రైమ్, **కదిలించే వార్త డిసెంబర్ 05:** జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రత్యేక ఆదేశాల మేరకు, స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో జిల్లా హెూంగార్డుల కోసం ఆటల పోటీలను ఉల్లాసంగా నిర్వహించారు. డిసెంబర్ 6న శనివారం జరగనున్న హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ఈ పోటీలను ఏర్పాటు చేశారు.

**లక్ష్యం:**



హెూంగార్డులలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, మరియు టీమ్ స్పిరిట్ (సమిష్టి స్ఫూర్తి)లను పెంపొందించడానికి ఇవి ముఖ్యమైన వేదికగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు. పోటీలలో భాగంగా 100 మీటర్ల పరుగు, షాట్ ఫుట్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆసక్తికరమైన క్రీడలను నిర్వహించారు. అధిక సంఖ్యలో హెూంగార్డులు ఉత్సాహంగా పాల్గొని, తమ క్రీడా నైపుణ్యాన్ని, శారీరక దారుఢ్యాన్ని ప్రదర్శించారు. ఈ క్రీడలు సిబ్బందిలో స్ఫూర్తి, ఆరోగ్యం, సమిష్టి నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మరింత ప్రాధాన్యం చేకూర్చింది. ఈ పోటీల్లో విజేతలకు డిసెంబర్ 6 వ తేదీన జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ చేతుల మీదుగా బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యం.పెద్దయ్య, ఆర్ఎస్ఐలు శ్రీనివాసులు, రవి, అమరనాథ్ రెడ్డి, హెూంగార్డ్స్ ఇంచార్జీలు బాలాజీ, రమేష్, లక్ష్మిరెడ్డి హెూంగార్డులు పాల్గొన్నారు.







# కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

రాష్ట్రంలో మంత్రి నారా లోకేష్, అనంతలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సారధ్యంలో విద్యా సంస్థలలో నూతన సంస్కరణలు

అనంతపురం నగరంలో పలు పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లలో పాల్గొన్న వీరశైవ లింగాయత్/ లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలమెంట్ కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న





అనంతపురం,**కదిలించే వార్త డిసెంబర్ 05:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారుతున్నాయని వీరశైవ లింగాయత్/ లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని రజక నగర్ లో గల వివేకానంద మున్సిపల్ స్కూల్, ఆర్ కె నగర్ లో గల గాంధీ మున్సిపల్ స్కూల్, సప్తగిరి సర్కిల్ లో గల కె ఎస్ ఆర్ ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లలో చైర్మన్ స్వప్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ స్వప్న మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలను కేవలం ప్రైవేట్ పాఠశాలల్లో చూసేవారమని, 2024 కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఇలాంటి కార్యక్రమాలు చూస్తున్నామన్నారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో అనేక నూతన సంస్కరణలు చేపట్టి విద్యార్థులకు విద్యను మరింత చేరువయ్యాల చేశారన్నారు. గతంలో విద్యార్థుల పుస్తకాలపై జగన్ రెడ్డి ఫోటోలతో ప్రచారం చేసుకునే వారిని, అలాంటి వాటికి నారా లోకేష్ స్వస్తి చెప్పారన్నారు. మాదిగ ద్రవ్యాల వల్ల జరిగే అనర్ధాలు వాటి పర్యానుసారంను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేశారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 ద్వారా విద్యార్థుల లక్ష్యాలను తమ తల్లిదండ్రులకు సమాజానికి వివరించే ఒక పెద్ద వేదిక లాంటిదని స్వప్న అభిప్రాయపడ్డారు. అనంతరం పాఠశాలలలో తన దృష్టికి వచ్చి తీసుకువచ్చిన సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చేస్తానని తుల్జాపూర్ స్వప్న హామీ ఇచ్చారు.

# కట్నం వేధింపుల కేసులో ఐదుగురు ముద్దాయిలకు జైలు శిక్ష, జరిమానా!

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పర్యవేక్షణలో జిల్లా పోలీసుల కృషి ఫలించింది.



రాయచోటి, క్రైమ్, **కదిలించే వార్త డిసెంబర్ 05:**అన్నమయ్య జిల్లాలో కట్నం వేధింపుల (498-%ూ ఖూజ, 3 ౘ 4 ఖూ౼ూౡ%) కేసులో జిల్లా పోలీసులు సమర్థవంతంగా సాక్ష్యాలు సమర్పించడం ద్వారా ఐదుగురు ముద్దాయిలకు కఠిన శిక్ష పడింది.

కేసు వివరాలు, తీర్పు ముఖ్యాంశాలు:

కేసు సంఖ్య : టి. సుండుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు చేయబడిన కేసు.

**ముద్దాయిల వివరాలు:**

వీరబల్లి మండలం, మట్లి వడ్డిపల్లికి చెందిన చల్లారెడ్డి శివప్రసాద్ (%ూ%1) అతని తల్లిదండ్రులు, సోదరులు (%ూ%2 నుండి %ూ%5 వరకు) మొత్తం ఐదుగురు.

నేరం రుజువు:

అదనపు కట్నం కోసం యువతిని వేధించినట్లు కోర్టులో నేరం స్పష్టంగా రుజువైంది.

**తీర్పు:**

గౌరవ (రాయచోటి) ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ న్యాయమూర్తి శ్రీ టి.సుయోధన్ ఈ తీర్పును వెలువరించారు.

**శిక్ష వివరాలు:**

ప్రతి ముద్దాయికి 1 సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు రూ. 7,000/- జరిమానా విధించబడింది.

ప్రతి ముద్దాయికి 3 నెలల సాధారణ జైలు శిక్ష మరియు రూ. 3,000/- జరిమానా విధించబడింది.

ముద్దాయిలపై సెక్షన్ 248(2) ప్రకారం నేరం రుజువు చేయబడింది.

?జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ అభినందనలు:

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

వాదనల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎస్. లక్ష్మీ సాయి రామకృష్ణ కి, కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్గా వ్యవహరించిన ఏఎస్ఐ-180 శ్రీ జి.వి. రమణ. దర్యాప్తు అధికారిగా పనిచేసిన నాటి ఎస్ఐ శ్రీ రామకృష్ణ

కోర్టులో సహకరించిన కోర్టు కానిస్టేబుల్ శ్రీ ఈశ్వర్ (పిసి-2549) ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఎస్పీ పర్యవేక్షణలో 'గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ' బలోపేతం చేయబడి, నేర నిరూపణ శాతం గణనీయంగా పెరిగింది.

జిల్లా పోలీసులు బాధితులకు ఖచ్చితమైన న్యాయం అందించేందుకు, శాస్త్రీయ సాక్ష్యాధారాల సేకరణ ద్వారా నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా విశేష కృషి చేస్తున్నారు.

ఎస్పీ హెచ్చరిక:

ఇలాంటి అమానుష ఘటనలకు పాల్పడే ప్రతి ఒక్కరికీ కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని, ఎస్పీ పేర్కొన్నారు.

# 7న పునర్జీవన సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

ఇ(మీ) సేవ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

పోస్టర్ ఆవిష్కరణ



తిరుపతి **కదిలించే వార్త డిసెంబర్ 05:** తిరుపతి ....గత ప్రభుత్వ హయాంలో తొలగించిన ఇ సేవా ఉద్యోగులను... తాము అధికారంలోకి రాగా నే విధుల్లోకి తీసుకుంటామని యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల నెల 7వ తేదీ ఆదివారం తిరుపతిలోని అలిపిరి నుంచి అమరావతి వరకు చేపట్టనున్న పునర్జీవన సైకిల్ యాత్ర లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 16 నుంచి 19వ తేదీ వరకు విజయవాడలో చేపట్టనున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సైకిల్ యాత్రకు సిఐటియు సంపూర్ణ మద్దతిస్తుందని ప్రకటించారు. గత 18 సంవత్సరాలుగా ఎదుగు... బొదుగూ లేని జీవితాలు అనుభవిస్తున్న ఈ ఉద్యోగుల పట్ల వివక్ష వీడాలని వేతనాలు పెంచి రెగ్యులరైజ్ చేయాలని కందారపు మురళి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లకు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరించటం మానుకోవాలని బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మీసేవ ఉద్యోగులకు న్యాయం జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మార్చడానికి వెనుకాడేది లేదని, పెద్ద ఎత్తున పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని కందారపు మురళి హెచ్చరించారు. అత్యంత న్యాయమైన, ధర్మబద్ధమైన డిమాండ్లతో పోరాడుతున్న మీసేవ ఉద్యోగులకు సమాజంలోని అన్ని వర్గాల వారు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి ఇ సేవ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలసుబ్రమణ్యం, రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ2003 నుంచి 18 ఏళ్లుగా 170 ప్రభుత్వ అర్బన్ 'మీ' సేవ కేంద్రాల్లో విధులు నిర్వహించిన 607 మంది ఉద్యోగులను గత ప్రభుత్వ పాలనలో తొలగించటం జరిగిందని ఆరోపించారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీని అమలు చేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంల ప్రభుత్వం వచ్చి 19 నెలలు అవుతున్నా ఇంతవరకూ పట్టించుకోలేదని, శాంతియుతంగా తాము దీక్షా కార్యక్రమాలు చేసినట్టు వెల్లడించారు. మీసేవా కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 467 సర్వీసులు అందించడంతోపాటు ప్రభుత్వ శాఖలకు ఏటా రూ.4 వేలకోట్లు ఆదాయాన్ని యూజర్ చార్జీన్ రూపంలో, మరో రూ.30 కోట్లు ఆదాయాన్ని సమకూర్చామన్నారు. అనంతరం మీడియా సమావేశంలో సైకిల్ యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘం నేతలు శ్రీధర్, భాస్కర్, మోహిని, రేవతి, సురేష్ తదితరులతో పాటు సిఐటియు నేతలు ఇఎస్ కుమార్, శివ ప్రసాద్ రెడ్డి, కుమార్ తదితరులు మద్దతుగా పాల్గొన్నారు.

# జిల్లాలో 6, 7 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పర్యటన..

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 05:** జిల్లాలో ఈనెల 6, 7 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6వ తేదీన శనివారం ఉదయం 7:50 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి 09:35 గంటలకు బెంగళూరు ఎయిర్ పోర్ట్ కు సీఎస్ చేరుకుని, అక్కడి నుంచి బయలుదేరి రోడ్డు మార్గాన అనంతపురం కలెక్టరేట్ కి 11:45 గంటలకు చేరుకుని అనంతపురం కలెక్టరేట్లో పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులపై ఆయా శాఖల జిల్లా అధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించి రాత్రికి అనంతపురంలోనే బస చేసి, మరుసటి దినం 7 వతేదీ ఉదయం 10 గంటలకు అనంతపురం నుంచి రోడ్డు మార్గాన హైదరాబాద్ కు సిఎస్ తిరుగు ప్రయాణం కానున్నారని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

# అందరి లో పరిశుద్ధాత్మ కలిగి ఉండాలి

ఎలమంచిలి ప్రవీణ్



అమలాపురం **కదిలించే వార్త డిసెంబర్ 05:** అంబాజీపేట అమలాపురం లోని సి పి హెచ్ మినిస్ట్రీస్ చర్చ్ కాంపౌండ్ నందు బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో యునైటెడ్ క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విషెస్ దయాసిస్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ అందరిలో పరిశుద్ధ ఆత్మ కలిగి ఉండాలని బోధన చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పరలోక సంబంధమైన విషయాలు అందరికీ బోధపడవని,కొందరికి మాత్రమే బోధపడిన దానిలోని నిగూడ అర్థాలు తెలియని, ఎవరైతే దేవునికి దగ్గరగా జీవిస్తారో అటువంటి వారికి మాత్రమే ఇవి అర్థం అవుతాయని అన్నారు. దైవ గ్రంథము నందు బెత్లెహేమునందు ఏసుప్రభు పుట్టినప్పుడు జ్ఞానులు ఆయనను చూచుటకు వచ్చినప్పుడు వారికి దారి చూపించిన నక్షత్రం ఇంకెవరికి కనపడకపోవడం, ఒక అద్భుతమని,ప్రతి ఒక్కరూ దేవునికి దగ్గరగా జీవించినట్లయితే ప్రతి ఒకరిని దేవుడు తన కార్యములలో వాడుకుంటాడని అన్నారు. ఈ సంబరాలకి బిషప్ జె జార్జ్ పాపఫ్ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఎంఎ అనిల్ పాల్ మాట్లాడుతూ బలిపీఠం మీద నిత్యము అగ్ని మండుచుండవలెనని, అదేవిధంగా ప్రతి ఒక్కరి ఆత్మలోనూ పరిశుద్ధాత్మ మండుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రవితేజ,బిషప్ జాన్ పాల్, బిషప్ భాస్కరరావు బిషప్ జోసెఫ్ బిషప్ ఇమ్మానియేల్ జ్యోతి ఇమ్మానియేల్, బ్రదర్ డేనియల్, బ్రదర్ రవితేజ, ఎన్ విక్టర్ పాల్ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## ఎంఈఓ మార్కండేయ నాయుడు





ఆర్ సి పురం **కదిలించే వార్త డిసెంబర్ 05:** వేడుకగా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు. విద్యార్థులు కష్టపడి చదివి, విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే విద్యతో ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని మండల విద్యాశాఖ అధికారి వి మార్కండేయ నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలో అనుపల్లి, నెత్త కుప్పం, ఎన్ ఆర్ కమ్మపల్లి, కుప్పం బాదురు, పరమాల, మిట్టూరు , సొరకాయల పాల్యం, కే కే వి పురం, కమ్మపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అమలు చేసి అందరికీ విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నదని పేర్కొన్నారు. ఎంపీడీవో పులిరామ్ సింగ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. అనుభవజ్ఞులైన, అర్హత కలిగిన ఉపాధ్యాయులచే పేద విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, ఉచితంగా యూనిఫార్మ్, పుస్తకాలు ప్రభుత్వం అందిస్తున్నదని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత కుమారి సునీత, సృజనకుమారి, గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ నాయుడు పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ హబీబూన్, దాతలు హనుమంత నాయుడు దామోదర్ నాయుడు, చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, నాయుడు ,ఎస్.ఎల్.టి. ఏ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్, ఐ వెంకటరామయ్య. బ్రహ్మం,దిలీప్ కుమార్, శాంతి,విశ్వనాథం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.కార్యక్రమం..

- : విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలి..

- రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసింది

- : ప్రతి ఒక్క తల్లిదండ్రులు గురువులతో పాటుగా విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

- : ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.%ూ% కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..

అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 05:** ఆత్మకూరు మండల కేంద్రంలోని పీఎంశ్రీ పాఠశాల అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.%ూ (వీజు+ూ ్రావీ%) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు మేళతాలలతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు, ఆర్.ఓ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రాంగణంలో మొక్కను నాటి నీరు పోశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వారు తయారు చేసిన గుడారం మరియు షూ రాక్, తాళ్లతో వేసే వివిధ ముడులను పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసిన సైన్సు, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ నమూనాలను పరిశీలించడం జరిగింది. లైబ్రరీ పరిశీలించారు. అనంతరం మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపనతో మెగా పిటిఎం 3.%ూ% కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ 3.%ూ% ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య సహృద్భావ మంచి వాతావరణం ఏర్పాటుతో వారి తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా స్థాయి, ఆరోగ్యం, స్పోర్ట్స్ తదితర అంశాలలో ఏ విధమైన స్థాయిలో ఉన్నారని అవగాహన కల్పించడం జరుగుతోందని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత వారు హోమ్ వర్క్, స్టడీ చేసేలా చూడాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని, అలానే పుస్తకాలు, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్, షూ, యూనిఫాం, పుస్తకాలు, బ్యాగ్ తదితర వాటిని విద్యార్థులకు అందించడం జరుగుతోందన్నారు. ఈ పాఠశాలలో పలు అభివృద్ధి, పిల్లలకు అవసరమైన పనులకు పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు వచ్చి సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం



మంచి నాణ్యమైన, రుచికరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుతో సన్న బియ్యంతో అందించడం జరుగుతోందని తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు





విద్యకు పెద్ద పీట వేసి పాఠశాలలలో, కళాశాలలలో అనేక సదుపాయాలు, సంస్కరణలు తెచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పిల్లలు చదువుపై బాగా దృష్టి పెట్టి వృద్ధిలోకి రావాలని, వారికి ఏ రంగంలో రాణించాలని ఉంటే దాని సాకారం కోసం కృషి చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తాను పాఠశాలలో చదువుతున్న సమయంలో మా అమ్మ ప్రతి రోజు ఒక గంట నేను ఏం చదువుతున్నానో చూసుకునేది.. మా అమ్మ చూపించిన శ్రద్ధ వల్ల నేను ఈ స్థాయిలో ఉన్నానన్నారు. పలువురు విద్యార్థిని విద్యార్థులు కలెక్టర్ సందేశం స్ఫూర్తిగా తీసుకుని తాము బాగా చదువుకుంటామని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం గారు రాసిన వింగ్స్ ఆఫ్ ఫైర్ ఎంతో స్ఫూర్తిదాయకం అని, సైంటిస్ట్ నుండి రాష్ట్రపతిగా ఎదిగారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి.. రాబోయే కాలంలో ఏవిధంగా ముందుకు తీసుకెళ్లలో ప్రతి రోజు కొంత సమయం తల్లిదండ్రులు కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పలు ప్రశ్నలు, సందేహాలను అడగగా, జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. తన అనుభవాలను తెలిపారు. విద్యార్థులు ఒక్కొక్కరికి ఒక్కో నైపుణ్యం ఉంటుందని, వాటికి పదును పెట్టి ముందుకు తీసుకువెళితే వారు కోరుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు చక్కగా అన్ని విషయాలు నేర్చుకోవాలని సూచించారు. వీలైనంత వరకు మనకు తెలిసిన వారి నుంచి మంచి విషయాలు నేర్చుకుని భవిష్యత్ లో మనం అనుకున్న దానిని సాధించవచ్చన్నారు. ఏపీజే అబ్దుల్ కలాంని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపిపి హేమలత మాట్లాడుతూ విద్యతోనే జీవితం బాగుంటుందని, బాగా చదువుకోవాలని అన్నారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పాఠశాల ప్రగతి నివేదికను సభకు తెలియజేశారు. 10వ తరగతికి సంబంధించి 100 రోజుల యాక్షన్ ప్లాన్ వివరించారు. పూర్వ విద్యార్థులు, దాతలు ఎంతగానో పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నారు. తమ పాఠశాల నుండి చాలా మంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. పీఎం శ్రీ ఉన్నత పాఠశాల అయినందున ఫైనాన్సియల్ అండ్ బ్యాంకింగ్ ఎడ్యుకేషన్ కోర్సు, ఎలక్ట్రానిక్స్ కోర్సులు అందుబాటులో



ఉన్నాయని తెలిపారు. జాతీయ స్థాయి ఫుట్ బాల్ లో పోటీలలో పాల్గొననున్న విద్యార్థిని విష్ణు ప్రణవి మన పాఠశాల నుండి ఉండడం ఎంతో సంతోషదాయకం అని హెచ్ఎం అన్నారు. పిల్లలు పలు పద్యాలను తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆలపించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ వెంకటనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ గారు ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేశారన్నారు.అబ్బాయిలకు 21సం.లు.. అమ్మాయిలకు 18 సం. లు నిండినప్పుడు మాత్రమే పిల్లలకు వివాహం చేయడానికి వారి శరీరం, ఆరోగ్యం సహకరిస్తుందని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాఠశాల హెచ్ఎం ప్రతిజ్ఞ చేయించారు. పదవ తరగతి విద్యార్థి విశ్వేశ్వర సాయి తల్లి మాట్లాడుతూ తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ఎంతో నాణ్యమైన విద్య అందిస్తున్నారని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నాయని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇంటిలో చదువుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ఇందులో భాగంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. మెగా పేరెంట్ టీచర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ ఆటలు పోటీల్లో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు మొమెంటోలు, ప్రశంసా పత్రాలను సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి అందచేశారు. అనంతరం అందరూ విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మీదేవి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బొమ్మయ్య, సర్పంచ్ వరలక్ష్మి, ఎంపిపి హేమలత, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ వెంకటనారాయణ, ఎంపిడిఓ లక్ష్మి నరసింహ, ఎంఈఓ1 నరసింహ రెడ్డి, ఎంఈఓ2 రామాంజనేయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థినీవిద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు..

## ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలు కోసం ఆయా శాఖల జిల్లా అధికారులు కలిసికట్టుగా ప్రణాళిక రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 05:** జిల్లాలో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలు కోసం ఆయా శాఖల జిల్లా అధికారులు కలిసికట్టుగా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం (పీఎండిడికెవై) అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎండిడికెవై అమలుకు సంబంధించి ఆయా శాఖల జిల్లా అధికారులు కలిసికట్టుగా పని చేయడం అత్యంత ముఖ్యమైనదన్నారు. జిల్లాస్థాయితోపాటు మండల స్థాయి అధికారుల నుంచి కూడా ప్రణాళిక రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం మండల స్థాయి అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం పరిధిలో 11 శాఖలకు సంబంధించి 36 పథకాలు అమలు అవుతుండగా, వ్యవసాయ, ఉద్యాన మరియు అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయా పథకాల అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డిసిఓ అరుణకుమారి, ఏపీఎంఐపిపిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, కెవికే శాస్త్రవేత్త మల్లేశ్వరి, డ్వామా పిడి సలీమ్ భాష, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డీఆర్డీఏ పీడి శైలజ, పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు నాగలింగం కుటుంబానికి అండగా ఉంటాం

### మంత్రి అచ్చెన్నాయుడు హామీ



అమరావతి, **కదిలించే వార్త డిసెంబర్ 05:** అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన రైతు చిల్లా నాగలింగం అప్పుల బాధలను తట్టుకోలేక 04.12.2025 తేదీన పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమైన, బాధాకరమైన సంఘటన అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి హృదయ పూర్వకంగా ప్రార్థిస్తున్నానని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. నాగలింగం తనకు ఉన్న సుమారు 83 సెంట్ల వ్యవసాయ భూమితో పాటు మరో 3 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని అరటి సాగు చేసేవారు. వ్యవసాయంతో పాటు, మండలంలోని ఇతర అరటి రైతుల నుండి పంటను కొనుగోలు చేసి బెంగళూరుకు ఎగుమతి చేసే ట్రేడింగ్ వ్యాపారంలో కూడా నిమగ్నమయ్యారు. అయితే 2021%-%2024 మధ్యకాలంలో అరటి పంటకు సరైన ధరలు పలకకపోవడం, ఎగుమతి చేసిన పంటకు చెల్లింపులు రాకపోవడంతో ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతింది. అప్పులకు పెరిగిన వడ్డీలు, ట్రేడింగ్ వ్యాపారం పూర్తిగా నష్టాల్లో పడటం వల్ల ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. కారణం ఏదైనా సరే, రైతన్నను ఆదుకోవడం మా కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం. రైతు నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అయితే, శవ రాజకీయాలకు అలవాటు పడిన %జూ% నాయకులు%ొ% ఎన్నాళ్లుగానో పేరుకుపోయిన అప్పుల భాధలతో జరిగిన ఈ విషాద మరణాన్ని, అరటి పంటకు కిట్టుబాటు ధరలు రాకపోవడమే కారణమని వక్రీకరించి ప్రజల్లో అపార్థం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి హేయమైన రాజకీయ ప్రయత్నాలు తీవ్రంగా ఖండించదగినవి, సిగ్గుచేటు చర్యలు అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## పండుగ వాతావరణంలో.. లేపాక్షి నీలం సంజీవరెడ్డి జడ్పీ హై స్కూల్లో మెగా పేరెంట్‌టీచర్స్ సమావేశం

ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పిటిఎం 3.0... విద్యార్థులు, తల్లిదండ్రులు, గురువుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరుస్తుంది

జిల్లా వ్యాప్తంగా ఉన్న 2553 అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో... 2.65 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ ఉచిత విద్యను అభ్యసిస్తున్నారు



లేపాక్షి, **కదిలించే వార్త డిసెంబర్ 05:** లేపాక్షి మండల కేంద్రంలోని నీలం సంజీవరెడ్డి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో.. శుక్రవారం పండుగ వాతావరణంలో నిర్వహించిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం 3.0) లో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ కు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలలో వివిధ అంశాలపై విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన శాస్త్ర ఎగ్జిబిషన్ ను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులతో వాటి వివరాలు అడిగి తెలుసుకొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులలో మరింత విజ్ఞానం పెంపొందేలా వినూత్న రీతిలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలను ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు, విద్యా ఫలితాలపై క్లాస్ రూములో తల్లిదండ్రులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. మొబైల్ లో లీప్ యాప్ ను డౌన్లోడ్ చేసుకున్నారా అని పేరెంట్ మొబైల్ ను పరిశీలించారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల ఉపయోగం గురించి తల్లిదండ్రులకు వివరించారు. ప్రతి పిల్లవాడి అభ్యాస పురోగతిని పర్యవేక్షించాలని తల్లిదండ్రులకు సూచన చేశారు. ఉపాధ్యాయతల్లిదండ్రుల సమన్వయంతో విద్యా



నాణ్యత మెరుగుపరచాలన్నారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులపై తల్లిదండ్రుల సూచనలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం



అందిస్తున్న ప్రోత్సాహం, సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని పిల్లలను బాగా చదివించి ఉన్నత శిఖరం అందుకునేలా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచన చేశారు. అలాగే విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాల ప్రణాళిక అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పిటిఎం 3.0... విద్యార్థులు, తల్లిదండ్రులు, గురువుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరుస్తుందని, పాఠశాలల అభివృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 2553 అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో... 2.65 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరందరికీ 12,500 మంది ఉపాధ్యాయులు, 672 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ బోధన చేస్తున్నారు. ఒక మంచి పండుగ వాతావరణం లో జిల్లావ్యాప్తంగా మెగా పిటిఎం 3.0 కార్యక్రమం జరుగుతోంది. మన ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు వారిలో ఉన్న నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు, ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఇందుకు విద్యార్థులను, వారిని ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను అందరినీ మనస్ఫూర్తిగా



అభినందిస్తున్నానని చెప్పారు. ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు నిర్మాణం అవుతుంది. ఇంటి నుంచి తల్లిదండ్రులు పాఠశాల నుంచి ఉపాధ్యాయులు తగిన పర్యవేక్షణ చేస్తే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని పేర్కొన్నారు.

### జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టాలి

శ్రీ సత్య సాయి జిల్లాను బాల్యవివాహాల రహితంగా రూపొందించడంలో తల్లిదండ్రులు ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాల నివారణ అవగాహన నిమిత్తం వంద రోజుల కార్యక్రమం నిర్వహణకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అన్నిట్లో అమ్మాయిలు ముందు ఉండాలి. ఆటలు పాటలు చదువు విజ్ఞానము శాస్త్ర సాంకేతిక అన్ని రంగాలలో అమ్మాయిలు రాణిస్తున్నారు. గురువు ప్రతి ఒక్కరిలో జ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంచుతారు. గురువు చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. అలాగే విద్యార్థులు ఉన్నత శిఖరాలు ఉన్నత ఆశయాలను సాధించేలా గురువులు తల్లిదండ్రులు సమన్వయంగా కృషి చేయాలి. ఇంటి వద్ద పిల్లలు బాగా చదువుకునేలా తల్లిదండ్రులు ఒక మంచి వాతావరణం కల్పించాలన్నారు. తల్లిదండ్రుల మాటలను విద్యార్థులు వినాలి. విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ బహూకరించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, బాల్యవివాహాల నిర్మూలనపై స్కిట్ చేసిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతులుగా అందించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ భోంచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ జిల్లా పిడి సుదర్శన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిసి గిరి, ఎస్ఎంసి చైర్మన్ సోము, ఎంఈఓలు నాగరాజు, కుల్లాయప్ప, తాసిల్దారు సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో నరసింహామూర్తి, విద్యార్థులు, తల్లిదండ్రులు, సేవా భావులు, పూర్వపు విద్యార్థులు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యా మెరుగుగా ఉంది.

ఉపాధ్యాయులు సమన్వయంతో తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలి.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిస్తేనే పాఠశాల అవుతుంది.

ప్రతి పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణతను తప్పక సాధించాలి.

బాల్య వివాహాలపై ఉపాధ్యాయులు విద్యార్థినిలకు పూర్తి అవగాహన కల్పించాలి.

తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రేమతో పాటు చదువులు కూడా ప్రోత్సహించాలి.

శ్రీ సత్య సాయి జిల్లా, **కదిలించే వార్త డిసెంబర్ 05:** ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్యను అందిస్తోందని, ఉపాధ్యాయులు సమన్వయంతో తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేసీతో పాటు స్థానిక ఆర్డీవో మహేష్, మండల విద్యాశాఖ అధికారి -1 రాజేశ్వరి దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ



మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విద్యార్థుల ఎదుగుదలకు ఒక వేదిక తయారైంది అని తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉపాధ్యాయులు సమన్వయంతో సమానమైన విద్యను బోధించాలి అని తెలిపారు. అప్పుడే పునాది గట్టి పడుతుందని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన చదువు విద్యార్థులకు ఎంతో అవసరమని తెలిపారు. సమన్వయంతో ఉపాధ్యాయులు విద్యను అందిస్తే పాఠశాల మంచి ప్రగతి బాటలో వస్తూ మంచి గుర్తింపు పొందే అవకాశం ఉందన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థినిలు అందరూ కూడా ఉపాధ్యాయులు తమ కుటుంబములోని పిల్లలుగా భావించి, మంచి విద్యను అందించాలని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశంలో తల్లిదండ్రులు తమ పిల్లల యొక్క ప్రగతిని తెలుసుకొనే అవకాశం ఉందని, తద్వారా విద్యార్థినీలు మంచి అభివృద్ధి బాటలో నడుస్తారని తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి వారికి నూరు రోజుల చదువు ప్రణాళిక నూరు శాతం ఉత్తీర్ణత తెస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపట్ల సహకారం అందించాలన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉంది అని వారు గుర్తు చేశారు. ఉపాధ్యాయులు మొక్కుబడిగా కాకుండా విద్యను విద్యార్థులకు సేవతో బాధ్యతతో విధులను నిర్వర్తించాలని తెలిపారు. మరి పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయవలసిన బాధ్యత హెడ్మాస్టర్ దేనిని తెలిపారు. పాఠశాలలో జరిగే ప్రతిసారి ఆత్మీయ సమావేశంలో లోటుపాట్లను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని తెలిపారు. పునాదిలోనే చదువు బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల మీద ఎన్నో రకాలుగా వివిధ పథకాలను అందించడం జరిగిందని, వాటిని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది అని వారు గుర్తు చేశారు. పాఠశాలల్లో విద్య విషయంలో సమన్వయ లోపం ఉంటే విద్య అభివృద్ధి కాదు అని తెలిపారు. ఉపాధ్యాయునికి నేటి సమాజములో ఉన్న విలువ మరెవ్వరికీ లేదు అని వారు తెలిపారు. అదేవిధంగా విద్యార్థినీల విషయంలో బాల్య వివాహముకు తావు ఇవ్వరాదని తెలిపారు. ఈ విషయంలో ఉపాధ్యాయులు విద్యార్థినిల తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి తరగతిలోని తరగతి ఉపాధ్యాయులు తప్పనిసరిగా అన్ని విషయాలలో (సబ్జెక్ట్ లలో) విద్యార్థులు ఎలా ప్రగతి సాధిస్తున్నారు అన్న విషయాలను ఎప్పటికప్పుడు ఆయా సబ్జెక్టు టీచర్లతో, హెడ్మాస్టర్ లతో తప్పక సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. అప్పుడే వెనుకబడిన విషయాలకు విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా న్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం బాల్య వివాహం చేసుకోరాదన్న విషయంపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వివాహం కాకుండా చదువు విషయం మీదే శ్రద్ధ కనిపరిస్తే మంచి ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరి దేవి, పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీదేవి, వైస్ చైర్మన్ సాహిన, ఇన్చార్జి ఎంఆర్ఓ ఈశ్వరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710